నిడమనూరు, జనవరి2: నాగార్జునసాగర్‌లో ఈనెల 6, 7 తేదీల్లో నిర్వహించనున్న టీ ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు లింగాల పెద్దులు, జిల్లా అధ్యక్షుడు మొండికత్తి లింగయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో పోస్టర్‌ను విడుదల చేశారు.

సంక్షిప్తం



విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దాలి

త్రిపురారం, జనవరి2: ఉపాధ్యాయులు విద్యార్థులు భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని నిడమనూరు మార్కెట్ ఉపాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు మంగళవారం ఆయన ఉచితంగా పరీక్ష ప్యాడులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో బాలాజినాయక్, సుదాకర్‌రెడ్డి, భగవాన్ రెడ్డి, గొట్టిముక్కల నాగాచారి, లక్ష్మారెడ్డి, సైదులు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



కళాశాలలో నేటినుంచి మధ్యాహ్న భోజనం

హాలియా, జనవరి 2: హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సతీమణి సునితమ్మ ప్రారంభించనున్నట్లు హాలియా మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పేద విద్యార్థుల కోసం గుంతకండ్ల సావిత్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. సమావేశంలో కోటిరెడ్డి, రామారావు, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.





టీ మాస్ మండల కమిటీ ఎన్నిక

నిడమనూరు, జనవరి2: తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక(టీ మాస్) మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల చైర్మన్‌గా మండల పరిధిలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన బత్తుల సూరయ్య, కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన పెదమాము రాజు ఎన్నికయ్యారు. సమావేశంలో కొండేటి శ్రీను, కొమాండ్ల గుర్వయ్య, గోగుల వెంకన్న, బొజ్జ శ్రీను, బాల నారాయణ, రవి, పోలె రవి, పగిళ్ల కృష్ణయ్య, ఏడుకొండలు, మారయ్య, లింగయ్య పాల్గొన్నారు

ప్రమాదాలతో పరేషాన్

» గ్రామాల్లో విద్యుత్ సమస్యలు

» గ్రామాల్లో తరచూ ప్రమాదాలు

» లోవోల్టేజీలతో ప్రజలకు ఇబ్బందులు

తిరుమలగిరి(సాగర్), జనవరి2: మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎ దుర్కొంటున్నారు. మండలంలోని రాజవరం గ్రామంలో పలు వీధుల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతుండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చింతలపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని నాగార్జునపేట తండాలో జంపర్లు శిథిలావస్థలకు చేరుకొని పలుమార్లు తీగలు తెగిపోయి ప్రమాదాలు జరగడంతో రెండేళ్లలో ముగ్గురు మృత్యువాత పడినట్లు గ్రామస్తులు తెలిపా రు. జమ్మనకోటతండా, నాయకునితండా, గోడుమడక, మూల తండాల్లో ట్రాన్స్ ఫార్మర్లు లేక లోవోల్టేజీ సమస్యతో ప్రజలు సతమతం అవుతున్నారు. బట్టువెంకన్నబావి తండాలో విద్యుత్ లైన్లు లేక సగం తండాకు కరెంటు సౌకర్యం లేదు. చెంచువాని తండాలో సుమారు 70 కుటుంబాలు జీవనం సాగిస్తుండగా గృహ విద్యుత్‌కు సంబంధించి స్తంబాలు ఏర్పా టుచేసి లైన్లు లాగలేదు. రాజవరం, డొక్కలబావి, జువ్విచెట్టుతండా, చిలకాపురం, తిరుమలగిరి పరిధిలోని బడాయిగడ్డ, అల్వాల, ఎల్లాపురం, తునికినూతల గ్రామాల్లో విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయలేదు. పలుగ్రామాల్లో విద్యుత్ స్థంబాలు శిథిలావస్థకు చేరుకున్నా నూతన స్తంభాలను ఏర్పాటు చేయడం లేదని గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాజవరం, తిరుమలగిరి, కీచ్యా తండా, రంగుండ్ల, బోయగూడెం, గరికినేటితండా గ్రామాల్లో అదనంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాల్సి ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు చెబుతున్నారు. గ్రామాల్లోని పలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ గోడలు, కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో ఎప్పుడు ప్రమాదాలు జరుగుతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



రోడ్డు వెంట రక్షణ కంచె లేనిట్రాన్స్‌ఫార్మర్



రాజవరంలో ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు

రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి



మా స్కూల్‌కు ఆనుకొనే ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేశారు. దానికి కంచె ఏర్పాటు చేయకపోవడం వల్ల ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నాం. అధికారులు స్పందించి, రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి.

\- కేతావత్ స్వామి

విద్యుత్ సంబంధిత సమస్యలను పరిష్కరిస్తాం

మండలంలోని నెలకొన్న పలు విద్యుత్ సమస్యలు మా దృష్టిలో ఉన్నాయి. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. త్వరలోనే విడతల వారిగా అన్ని గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ పంపిణీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ విద్యుదీకరణ యోజన పథకాల ద్వారా సమస్యలను పరిష్కరిస్తాం.

\- ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, విద్యుత్ శాఖ

‘ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి’

నిడమనూరు, జనవరి2: ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని ఎంపీపీ దాసరి నర్సింహ, సింగిల్ విండో చైర్మన్ యడవెల్లి రంగశాయిరెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రబెల్లి గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎంపీటీసీ ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి సిద్దునూరు వెంకటేశ్వర్లు గెలుపు కోసం కార్యకర్తలు శ్రమించాలన్నారు. ప్రజా సంక్షేమం పట్టని టీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పోలె డేవిడ్, మండల అధ్యక్షుడు ఉన్నం చినవీరయ్య, అంకతి సత్యం, యడవెల్లి వల్లభ్‌రెడ్డి, కొండా శ్రీనివాస్‌రెడ్డి, శివమారయ్య, గండికోట యాదగిరి, ఉన్నం సత్యనారాయణ, పిల్లి రాజుయాదవ్, నల్లబోతు వెంకటేశ్వర్లు, మేరెడ్డి వెంకటరమణ, ఎం.వెంకటయ్య, మెరుగు మధు,లక్ష్మారెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన పలువురు నేతలు

ఈపాస్‌పై రేషన్ డీలర్లకు శిక్షణ నేడు

హాలియా, జనవరి 2: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టనున్న ఈపాస్ విధానంపై రేషన్ డీలర్లకు బుధవారం మిర్యాలగూడ సాయినాథ్ పంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు పెద్దవూర డీటీసీఎస్ శరత్ చంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుముల మండల డీలర్లకు ఉదయం 9 గంటల నుంచి 1 వరకు, నిడమనూరు, పెద్దవూర మండలాల డీలర్లకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి డీలర్లంతా తప్పక హాజరుకావాలని కోరారు.

ఎంపీటీసీ ఉప ఎన్నికకు ఏడు నామినేషన్లు

నిడమనూరు, జనవరి2: మండల పరిధిలోని ఎర్రబెల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికకు మంగళవారం నామినేషన్ల గడువు ముగిసింది. మొత్తం ఏడు నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల చివరి రోజున కాంగ్రెస్, టీడీపీ అభ్యర్థులు కార్యకర్తల కోలాహలం నడుమ నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎర్రబెల్లి నుంచి గుంటిపల్లి మీదుగా మండల కేంద్రం వరకు భారీ ర్యాలీ తీశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా సిద్దునూరు వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్లు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటాచారికి అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు దాసరి నర్సింహ, యడవెల్లి రంగశాయిరెడ్డి, చినవీరయ్య, పోలె డేవిడ్ తదితరులు ఉన్నారు. కాగా టీడీపీ నుంచి పులుసు రామలింగయ్య, ఐతరాజు సైదయ్య, కోమటి రామలింగయ్యలు నామినేషన్లు వేయడం జరిగింది. టీడీపీ అభ్యర్థుల వెంట నాయకులు ముప్పా అరుణ్‌కుమార్, కోమటి వెంకన్న ఉన్నారు. ఇంతకు ముందే టీఆర్ఎస్ నుంచి మన్నెం వెంకన్నయాదవ్, కాంగ్రెస్ తరపున దూసరి యాదయ్య, పగడాల మధు యాదవ్ నామినేషన్లు సమర్పించిన వారిలో ఉన్నారు. ఉప ఎన్నికలో బీజేపీ పోటీ చేయడం లేదు. కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల నడుమ ప్రధానంగా పోటీ ఉంటుంది. కాగా అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను బుధవారం పరిశీలించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

రైతులు ఏవోల సలహాలు పాటించాలి: ఏడీఏ

తిరుమలగిరి(సాగర్) జనవరి 2: మండల పరిధిలోని కొంపల్లి, రాజవరం, డొక్కలబావితండా, తిరుమలగిరి గ్రామాల్లో ఏడీఏ జగదీశ్వర్‌రెడ్డి వరి, కంది పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ అధికారుల సలహాలతో పొలాలకు మందులు పిచికారీ చేయాలన్నారు. రైతులకు వరి నార్లలో జింకు లోపం ఉన్నట్లు తెలిపి దాని నివారణకు జింకు సల్పేట్‌ను 1 లీటర్ నీటికి 0.6 గ్రాములు కలిపి పిచికారీ చేయాలన్నారు. రైతులు దమ్ము చేసే సమయంలో 20 కేజీల ముడి జింక్‌ను పొలంలో చల్లాలని సూచించారు. కందిలో కాయతొలుచు పురుగు ఉన్నట్లైతే థయోడికార్డ్ 1.5 గ్రాములు 1 లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు జ్యోతి, సుష్మిత, హేమలత, రైతులు తదితరులు ఉన్నారు.



పంట పొలాలను పరిశీలిస్తున్న ఏడీఏ

మార్కెట్ ధరలు

కిలో రూ. టమాట: రూ.20, వంకాయ: 25, పచ్చిమిర్చి 60, బెండకాయ 30, దొండకాయ, 30, దోసకాయ 25, గోకర 50 ఆలుగడ్డ 30, చామగడ్డ 40 ఉల్లిగడ్డ 60, కీరా 60, క్యారెట్60, బీట్‌రూట్ 60.

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్ఏజెన్సీ

ఫోన్ నెంబర్: 08680 278999

డిసెంబరు 15వ తేదీ వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు

అచ్చిరెడ్డి: ఎంసీఏ

\- హాలియా

మేరు సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్



కొండమల్లేపల్లి, జనవరి 2: మేరు సంఘం మండల నూతన కమిటీని సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటి నరేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రావుల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వెన్న సత్యనారాయణ, చిలువేరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దిబండ మోహన్ రావు, కార్యదర్శులుగా వెన్న లక్ష్మయ్య, వెన్న మధుసూదన్, కోశాధికారిగా తాడూరు సుదర్శన్ ను ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల వలయంలో గిరిజన తండాలు

- పూరి గుడిసెల్లో గిరిజనుల నివాసం
- గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని వేడుకోలు

చందంపేట, జనవరి 2: మండలంలోని గిరిజన తండాలు కనీస సౌకర్యాలు నోచుకోలేకపోవడంతో తండాల్లో నివసిస్తున్న గిరిజనులు ఇబ్బందులెదు ర్కొంటున్నారు. మండల కేంద్రానికి, గ్రామపంచాయతీలకు దూర ప్రాంతాల్లో తండాలు ఉండడంతో పంచాయతీ నిధులు అందక, అభివృద్ధికి ఆమడ దూరంలో దర్శనమిస్తున్నాయి. మండలంలోని కంభాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గువ్వలగుట్ట, మంగళి, దుబ్బతండాల పరిస్థితి మరీ దయనీయంగా మారింది. సుమారు 350 కుటుంబాలు నివసిస్తున్న ఈ మూడు తండాల్లో వెయ్యికిపైగా జనాభా నివసిస్తుంది. నాగార్జునసాగర్ రిజర్వాయర్ నిర్మాణ సమయంలో ఏటి ఒడ్డున పునరావాసం ఏర్పాటు చేయబడిన ఈ తండాలు కంభాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోకి వస్తాయి. కాగా ఈ తండాల నుంచి గ్రామపంచాయతీకి వెళ్ళేందుకు కాచరాజుపల్లి మీదుగా 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. మండల కేంద్రాని కి సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ తండాలకు గ్రామ పంచాయతీ నిధులు అందక గ్రామాల్లో సమస్యలు పడకేశాయి. దూర ప్రాంతాల్లో ఉన్న తండాలకు అధికారులు, ప్రజా ప్రతినిధులుగాని వెళ్లకపోగా, వీరి సమస్య లను పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ మూడు తండాలను కలిపి గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తే పంచాయతీ అభివృద్ధికి వచ్చే నిధులతో తండాలు అభివృద్ధి చెందుతాయని స్థానికులు కోరుతున్నారు.



మంగళితండాలో గిరిజనులు నివసిస్తున్న పూరిగుడిసెలు



అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గువ్వలగుట్ట గ్రామం

గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలి



కంభాలపల్లి గ్రామపంచాయతీ తండాలకు దూరమైంది. మా తండాకు పంచాయతీ నిధులు ఏమాత్రం రావడంలేదు. తండాల గురించి పట్టించుకునేవారు లేరు. గువ్వలగుట్టను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి.

- మూడావత్ శీనునాయక్, గువ్వలగుట్ట

పక్కాగృహాలు మంజూరు చేయాలి



ఏళ్ల తరబడి పూరి గుడిసెల్లోనే నివాసం ఉంటున్నాం. పక్కా ఇళ్లులేక ఇబ్బందులుపడుతున్నాం. తండాల్లో పక్కాగృ హాలు మంజూరు చేసి ఆదుకోవాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి.

- రమావత్ హరి, మంగళితండా

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి: టీఎస్ఎఫ్

కొండమల్లేపల్లి, జనవరి 2: విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు సురేష్‌నాయక్ అన్నారు. మంగళవారం వెంకటేశ్వర కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో చరణ్, శ్రీను, వెంకటేష్, బాలాజీ, సురేష్, మధు, పాండు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

బర్ధన్ ఆశయ సాధనకు కృషి చేయాలి: సీపీఐ



దేవరకొండలో బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

దేవరకొండ, జనవరి 2: సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి ఏబీబర్ధన్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కేశవరెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ సీపీఐ కార్యాలయంలో బర్ధన్ రెండో వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బర్ధన్ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేశారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఉప్పునూతల వెంకటయ్య, బుచ్చయ్య, నగేష్, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

చింతపల్లి: సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏ.బీ.బర్ధన్ వర్ధంతిని స్థానిక సీపీఐ భవన్ లో ఆపార్టీ నాయకులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నా యకులు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఉజ్జిని యుగేందర్‌రావు, నాయకులు నల్లగాసు బాబు, జి.ఇద్దిరాములు, వి.శ్రీకాంత్, పెద్దయ్య, సత్తయ్య, వెంకటయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో లక్ష కుంకుమార్చన

డిండి, జనవరి 2: మండల కేంద్రంలోని హరిహర క్షేత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో మంగళవారం లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా గత రెండు రోజులుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం అష్టలక్ష్మీపూజ, వెంకటేశ్వరస్వామికి సహస్ర పుష్పార్చన, నారాయణసేవ, మహాపడిపూజ కార్యక్రమాలు గురుస్వామి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కుంకుమార్చన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళాకారులు దుర్గామాత వివిధ రూపాల వేషధారణలో ముందు నడుస్తుండగా స్వామి వారిని పురవీధులలో ఊరేగించారు. భక్తులు అయ్యప్పస్వామి దర్శనంకోసం వీధుల వెంట బారులు తీరారు. దుర్గామాత అవతారం చూసేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చారు. కార్యక్రమంలో గురు స్వాములు విష్ణు, ఎలకుర్తి మల్లేష్, శ్రీపతిరావు, ఏటి కృష్ణ, హనుమాండ్ల కేశవులు, ప్రభాకర్, జైపాల్, ఆవుల శేఖర్, రామస్వామి, మధు, దుర్గాప్రసాద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



కూరగాయల ధరలు

టమాట కిలో రూ.10, ఆలుగడ్డ50, పచ్చిమిర్చి100, బెండకాయ60, కాకరకాయ60, దొండకాయ50, క్యాబేజీ 45, దోసకాయ60, క్యారెట్70, బీరకాయ50, చిక్కుడు50, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

గ్యాస్ సమాచారం

డిసెంబరు 26 వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు చింతపల్లి మండలంలో బుధవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు.

వార్తలు



బధిర విద్యార్థులకు పండ్ల పంపిణీ

కొండమల్లేపల్లి, జనవరి 2: సంజీవని ఐటీఐ కళాశాల విద్యార్థి వాకునావత్ రాజశేఖర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని సోలిడార్ తెలంగాణ బధిరుల పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి రమావత్ లక్ష్మణ్‌నాయక్, నేనావత్ రాంబాబు, జోసఫ్ తంబి, శ్రీను, రాము, రవి, కృష్ణ, నిర్వాహకులు భాస్కర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో న్యూఇయర్ వేడుకలు

చందంపేట, జనవరి 2: మండలంలోని చిత్రియాల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.లోక్యానాయక్, ఎస్ఎంసీ చైర్మన్ దూళ్ల ఎల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం


పెద్దఅడిశర్లపల్లి, జనవరి 2: మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్లాన్ ఇండియా సహకారంతో మండల కేంద్రానికి చెందిన అంజమ్మ, యాదమ్మ పిల్లల చదువులకుగాను మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.6 వేల చొప్పున తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ఆసంస్థ కోఆర్డినేటర్ హరిలాల్ తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో వేమారెడ్డి, ఎంపీటీసీ సంగునాయక్, గున్యానాయక్ పాల్గొన్నారు.


శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలతో...

ADVT Feature











ముఖ్యమంత్రిని కలిసిన అమరేందర్‌రెడ్డి



మిర్యాలగూడ, జనవరి 2: నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అల్లుగుబెల్లి అమరేందర్‌రెడ్డి తెలిపారు. ప్రగతి భవనX లో విద్యుతX మంత్రి జగదీష్‌రెడ్డి, పార్టీ చీఫ్ విప్ గొంగడి సునితల సమక్షంలో కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసినట్లు అమరేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



ఇంటర్వ్యూ

రైతులు ఆటోస్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించాలి

- వెంకటకృష్ణయ్య, ట్రాన్స్‌కో డీఈ

ఆంధ్రజ్యోతి: 24 గంటల విద్యుత్ సరఫరాలో అవాంతరాలు ఉన్నాయా..?

డీఈ: వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నాం. ప్రత్యేక ఫీడర్లను ఏర్పాటు చేసి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఆటోస్టార్టర్ల తొలగింపు ప్రక్రియ మొదలుపెట్టారా..?

డీఈ : గ్రామాల వారీగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రైతుల్లో అవగాహన కల్పిస్తాం. ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేందుకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాం.

ఆంధ్రజ్యోతి : డివిజన్‌లో ఎన్ని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి..?

డీఈ : డివిజన్ పరిధిలో 49,500 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: రైతులకు ఇచ్చే సలహా

డీఈ : రైతులు అధికారులకు సహకరించాలి. ఆటోస్టార్టర్లను స్వచ్ఛంధంగా తొలగించాలి. సెల్‌ఫోన్‌తో మోటార్లను ఆన్‌అండ్ ఆఫ్ చేసేందుకు ఉపయోగంలోకి వచ్చిన ఆధునిక టెక్నాలజినిత ఉపయోగించుకోవాలి.

● మిర్యాలగూడ అర్బన్

కూరగాయల ధరలు

కిలోకు రూ.: టమాట 10, వంకాయ 20, పచ్చిమిర్చి 30, బెండ 30, దొండ 30, దోసకాయ30, బీర 50, గోకర 34,ఆలుగడ్డ20, చామగడ్డ 50,ఉల్లిగడ్డ42, కీర40, క్యారెట్60, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటనX కేజీ ధర - రూ.480
చికెనX కేజీ ధర - రూ.140

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆనX లైనX లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోనX నెం : 9848824365

హెచ్‌పీ: ఆనX లైనX లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోనX నెం : 9666023456

సినిమాలు

రాఘవ - 2 కంట్రీస్
శ్రీనివాస - హలో
వెంకటేశ్వర - ఎంసీఏ

● మిర్యాలగూడ టౌన్

ఇందిరమ్మ బిల్లుల కోసం నిరీక్షణ

- **మంజూరు కాని పెండింగ్ బిల్లులు**
- **పేదలకు నెరవేరని సొంతింటి కల**



బిల్లుల కొరతతో ఇందిరమ్మకాలనీలో అసంపూర్తిగా నిలిచిన గృహనిర్మాణాలు

మిర్యాలగూడ అర్బన్, జనవరి 2: ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం బిల్లుల కోసం సుమారు మూడున్నరేళ్లుగా లబ్ధిదారులు నిరీక్షిస్తున్నారు. పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన కుటుంబాలకు గృహసదుపాయం కల్పించేందుకు గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంది రమ్మ గృహనిర్మాణ పథకాన్ని పదేళ్లపాటు కొనసాగించింది. 2013-14 ఆర్థిక సంవత్సరం వరకు మూడు దశల్లో గృహనిర్మాణాలు కొనసాగాయి. తెలంగాణ రాష్ట్రావిర్భావం అనంతరం ఏర్పడ్డ టీఆర్ఎస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహనిర్మాణ పథకాన్ని రద్దుచేయడంతో అసంపూర్తిగా నిర్మించిన ఇందిరమ్మ గృహాలకు బిల్లులు రాలేదు. దాంతో అసంపూర్తిగా నిర్మించిన గృహాల్లో పిచ్చిమొక్కలు పెరిగాయి.

కార్యరూపం దాల్చని సీఎం హామీ

ఇందిరమ్మ గృహాలు నిర్మించి బిల్లుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులను ఆదుకుంటామని ముఖ్యమంత్రి కేసీఆర్ గతేడాది ఆగస్టులో హామీ ఇచ్చారు. దీంతో పేద,మధ్యతరగతి వర్గాలకు చెందిన లబ్ధిదారుల్లో సొంతింటి ఆశ బలపడింది. ప్రభుత్వం దశలవారీగా విడుదల చేసే పెండింగ్ బిల్లుల పంపిణీ భాధ్యతలను రెవెన్యూ అధికారులకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా తహసీల్దార్ల పర్యవేక్షణలో లబ్ధిదారులను గుర్తించి జిల్లా స్థాయి అధికారులకు నివేదిక సమర్పించారు. ఈ ప్రక్రియ ముగిసి నాలుగు నెలలు గడుస్తున్నా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నేటికి కార్యరూపం దాల్చలేదు.

పెండింగ్‌లో 10,849 గృహాల బిల్లులు

నియోజకవర్గంలోని మిర్యాలగూడ, దామరచర్ల, వేములపల్లి మండలాల్లో గత ప్రభుత్వ హయాంలో 29,694 కుటుంబాలకు ఇందిరమ్మ గృహనిర్మాణ పథకాన్ని వర్తింపజేసింది. 18,041 గృహాలకు బిల్లులు మంజూరుకావడంతో నిర్మాణాలు పూర్తిచేశారు. మరో 11,653 మంది లబ్ధిదారులు గృహనిర్మాణ పనులను వివిధ దశలో చేపట్టగా బిల్లులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం పాక్షికంగా విడుదల చేసిన నిధులతో నియోజకవర్గంలో కేవలం 804మంది లబ్ధిదారులకు మాత్రమే పూర్తిస్థాయిలో బిల్లులు మంజూరు కాగా, మరో 10,849 గృహాల సంబంధించిన బిల్లులు నేటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి. బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు.

ఇందిరమ్మ బిల్లులు చెల్లించి ఆదుకోవాలి



ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకొని బిల్లుల కోసం ఎదురుచూస్తున్నాం. మూడేళ్లుగా బిల్లురాక తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలి.

- ఎండీ ఇస్మాయిల్, ఇందిరమ్మకాలనీ

సాగర్‌నీటితో చెరువులు నింపాలి: జూలకంటి



చెరువు వద్ద ఆందోళన చేస్తున్న జూలకంటి రంగారెడ్డి, రైతులు

మిర్యాలగూడ రూరల్, జనవరి 2: సాగర్ నీటితో చెరువులు, కుంటలు నింపాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రుద్రారం చెరువును సందర్శించి మాట్లాడారు. చెరువు కింద రెండు వేల ఎకరాల భూమి సాగు అవుతుండగా సరిపడా నీరు లేక రైతులు నాట్లు వేయడం లేదన్నారు. చెరువు కింద కొన్ని గ్రామాల రైతులు పంట సాగు చేస్తున్న తరుణంలో నీరందక ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. సాగర్ ఎడమ కాల్వ ద్వారా అన్ని మేజర్లకు డిజైనX డిశ్చార్జి పెంచి అదనంగా నీటిని విడుదల చేసి కాల్వ చివరి భూములకు నీరందించిలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సర్పంచX , ఉప సర్పంచX , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తెల్లబెల్లంపై అప్రకటిత నిషేధం ఎత్తివేయాలి: బీజేఎంఎం



ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీజేఎంఎం నాయకులు

మిర్యాలగూడ టౌన్, జనవరి 2: ఎక్సైజ్, ఎనX ఫోర్స్‌మెంట్ శాఖ తెల్లబెల్లంపై విధించిన అప్రకటిత నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని భారతీయ జనతా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సరిత కోరారు. మంగళవారం ఎక్సైజ్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు తెల్లబెల్లం అమ్మకాలను అడ్డుకోవడం సరికాదన్నారు. కిరాణా వ్యాపారులను భయాందోళనలకు గురి చేసేలా ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని వాపోయారు. సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో నిషేధం అమలులో లేదని అక్కడ బెల్లం తక్కువ ధరకే విక్రయిస్తున్నారని తెలిపారు. హిందువుల సంప్రదాయ పండుగైన సంక్రాంతి నేపథ్యంలో తెల్లబెల్లాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, జానాభాయ్, కమలాకర్‌రెడ్డి, ఎడ్ల రమేష్, కాసారపు ఉమ, సీతమ్మ, భవాని, గిరి, లక్ష్మారెడ్డి, శ్యాం, రవిబాబు, శ్రీనివాస రెడ్డి, శివశంకర్, గోపినాధ్ పాల్గొన్నారు.

సంక్షిప్తం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

మిర్యాలగూడ అర్బన్, జనవరి 2: తెలంగాణ విద్యుతX కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మారం శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగానికి నిరంతర విద్యుతX ప్రకటించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో డీఈ వెంకటకృష్ణయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నర్సింహారావు, గౌస్ పాల్గొన్నారు.



చివరిభూములకు నీరందించాలి

మిర్యాలగూడ రూరల్, జనవరి 2: ముల్కలకాల్వ పరిధిలోని చివరి భూములకు నీరందేలా చర్యలు తీసుకోవాలని ముల్కలకాల్వ గ్రామ రైతులు మంగళవారం డిమాండ్ చేశారు. ఆయకట్టు పరిధిలోని ముల్కలకాల్వ చివరి భూముల వరకు ఏనాడు సాగునీరు సక్రమంగా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరినారుకు నీరు అందక ఎండిపోయే పరిస్థితులు నెలకొంటున్నాయని రైతులు పేర్కొన్నారు. రైతు సంఘం నాయకులు పోలేపల్లి గోవిందరెడ్డి, శ్రీనివాస్, వెంకన్న ఉన్నారు.



'సీపీఎస్ రద్దయ్యే వరకు పోరాటం ఆగదు'

మిర్యాలగూడ టౌన్, జనవరి 2: సీపీఎస్ విధానం రద్దయ్యేవరకు పోరాటం సాగిస్తామని టీఎస్‌సీపీఎస్‌ఈయూ స్టేట్ జాయింట్ సెక్రటరీ నాగవెల్లి ఉపేందర్ అన్నారు. మంగళవారం అమరవీరుల స్థూపం వద్ద మాట్లాడుతూ గజ్వేల్‌లో ఈ నెల 7న ఆయుత ధర్మదీక్షను నిర్వహించనున్నామన్నారు. అనంతరం ధర్మదీక్ష గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, శ్రీరాములు, నర్సిరెడ్డి, మహేష్, గీత, శోభ, అనుష తదితరులు పాల్గొన్నారు.

నేరాలు

ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

కోదాడ, జనవరి2: పట్టణానికి చెందిన మొగిలిచెర్ల శైలజ(23) సోమవారం రాత్రి ఫ్యాన్‌ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సీఐ రజితారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన శ్రీకాంత్‌ తో ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు. శైలజను భర్త తరుచూ అనుమానిస్తుండటంతో మ నస్తాపంచెంది ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలి తండ్రి నీలకంఠం వెంకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

కొండమల్లేపల్లి, జనవరి 2: టిప్పర్ లారీ అదుపుతప్పి బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటన మంగళవారం మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్‌ లో జరిగింది. పెట్రోల్ బంక్‌లోకి వస్తున్న పల్సర్ బైక్‌పైకి టిప్పర్ దుసుకు వెళ్లడంతో బైక్ నుజ్జునుజ్జు అయింది. బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు పక్కకు దూకడంతో ప్రమాదం తప్పింది.

భార్యపై అనుమానం

పెనుభూతమై..

భార్యపై అను మానం పెనుభూతమైంది. అతడిలో కసాయిని నిద్ర లేపింది. విచక్షణ కోల్పోయేలా చేసింది. 13 నెలల తన కుమార్తెను చంపి, తాను ఆత్మహత్య చేసుకోవాలను కున్నాడు. భార్య పుట్టింటికి వెళ్లడంతో పథకం ప్రకారం అక్కడికి వెళ్లాడు. ముందుగా మద్యం తాగి, ఆతర్వాత ఎలుకల మం దు తాగాడు. పాలల్లో ఆ ఎలుకల మం దు కలిపి తన చిన్నారికీ పట్టాడు. అత డి తతంగాన్ని భార్య, అత్త గుర్తించారు. ఈ నిర్వాకంపై అల్లుడిని అత్త మందలించింది. దీంతో అతడు కోపంతో అత్త గొంతును కోశాడు.చిన్నారి,అత్త ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా మండలంలోని తమ్మవరంలో కలకలం సృష్టించింది.

- చింతలపాలెం



చికిత్స పొందుతున్న నవ్యశ్రీ



చికిత్స పొందుతున్న అత్త అమిరె లక్ష్మి



నిందితుడు నరసింహారావు

- 13 నెలల చిన్నారికి ఎలుకల మందు పట్టించిన తండ్రి
- మందలించిన అత్త గొంతుకోసిన కసాయి
- మద్యం మత్తులో ఎలుకల మందు తాగి దారుణం
- విషమంగా చిన్నారి, అత్త పరిస్థితి

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గానుగుబండకు చెందిన చిల్లా నర్సింహారావుకు, అదే జిల్లా చింతలపాలెం మండలం తమ్మవరం గ్రామానికి చెందిన అమిరె లావణ్యకు మూడేళ్ల క్రితం వివాహమైంది. ఈ దంపతులకు 13 నెలల పాప నవ్యశ్రీ ఉంది. ఈ కుటుంబం మేళ్లచెర్వు మండల కేంద్రంలో నివసిస్తున్నారు. మద్యానికి బానిసైన 27 ఏళ్ల నరసింహారావు భార్యతో నిత్యం గొడవపడేవాడు. ఆమెకు వివాహేతర సంబంధం ఉందని వేధించేవాడు. వారం రోజుల క్రితం భార్యభర్తల మధ్య గొడవ జరగడంతో లావణ్య తన పుట్టినిల్లైన చింతపాలెం మండలం తమ్మవరం వచ్చింది. రెండు రోజులుగా పూటుగా మద్యం తాగుతున్న నరసింహారావు మంగళవారం ఉదయం అత్తగారింటికి వచ్చాడు. ముందుగా మద్యం తాగాడు. భార్యను, 13నెలల చిన్నారిని కడతేర్చి తానూ ఆత్మహత్య చేసుకోవాలను కున్నాడు. ముందుగా ఎలుకల మందును నీళ్లలో కలుపు కుని తాగాడు. తర్వాత పాలల్లో ఎలుకల మందు కలిపి చిన్నారికి తాగించాడు. అతడి చర్యను భార్య, ఆత్త గమనించారు. అత్త అమిరె లక్ష్మి అతడి చేష్టలకు మందలించింది. దీంతో అతడు కోపంతో బ్లేడుతో ఆమె గొంతు కోశాడు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న అత్త లక్ష్మితో పాటు చిన్నారి నవ్యశ్రీని స్థానిక ఆస్పత్రికి తరలించారు. వీరిద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. నిందితుడు నరసింహారావును పోలీసులు అదుపులోకి తీసుకుని హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కొద్ది మొత్తంలోనే అతడు ఎలుకల మందు తాగినందున ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.

వివాహేతర సంబంధం పెట్టుకున్నందుకే..

భార్యకు వివాహేత సంబంధం ఉందని ఆరోపిస్తున్న నిందితుడు, ఆ బాధతోనే భవిష్యత్‌ లో పాపకు తల్లినుంచి ఇబ్బంది రాకూడదనే బిడ్డను చంపి తనూ ఆత్మహత్య చేసుకోవాలనుకున్నట్లు చెబుతున్నాడు.

సాగర్ కాల్వలో ఇంటర్ విద్యార్థి గల్లంతు

- కాల్వ మెట్లు దిగుతుండగా జారిపడ్డ యువకుడు
- సంఘటన స్థలం నుంచి పరారైన స్నేహితులు

మిర్యాలగూడ అర్బన్, జనవరి 2: స్నేహితులంతా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.. సరదాగా సమయం గడిపేందుకు తమ ద్విచక్రవానంపై సాగర్‌కాల్వలో ఈత కొట్టేందుకు సిద్ధపడ్డారు. కాల్వమెట్లు దిగుతున్న క్రమంలో నలుగురు స్నేహితుల్లో ఒకరు కాల్వలో గల్లంతుకావడంతో సరదా సమయం విషాదాంతమైంది. ఈ సంఘటన వేములపల్లి మండల పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఇస్లాంపురకాలనీకి చెందిన మహ్మద్ అనాజ్(18) జనవరి 1న స్నేహితులతో గడిపేందుకు ఉదయ్, సతీష్, ప్రదీప్‌లతో కలిసి సోమవారం ద్విచక్ర వాహనాలపై వేములపల్లి సమీపంలోని సాగర్‌కాల్వ వద్దకు వెళ్లారు. కాల్వ మెట్టుదిగుతున్న క్రమంలో అనాజ్ కాల్వలో గల్లంతుకాగా భయపడిన అతడి స్నేహితులు అక్కడి నుంచి పరారయ్యారు. రెండురోజులుగా అనాజ్ ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లలో వెతికినా అచూకీ లభించలేదు. తన కుమారుడు అనాజ్ కనిపించడం లేదని యువకుడి తండ్రి అన్వర్‌పాష పోలీస్‌స్టేషన్‌ లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న క్రమంలో వేములపల్లి మండల కేంద్రంలోని ఎడమ కాల్వ కట్టపై స్థానికులు చెప్పులు, ద్విచక్రవాహనాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. బైక్ నంబర్ ఆధారంగా కాల్వలో గల్లంతైన యువకుడు మిర్యాలగూడ వాసిగా గుర్తించారు. కాల్వలో గల్లంతైన వ్యక్తి అనాజ్‌గా నిర్ధారించి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. విద్యార్థి అచూకీ కనుగొనేందుకు గాలింపు చర్యలు చేపట్టామని ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.



మహ్మద్ అనాజ్(ఫైల్)

కిరోసిన్ పోసుకుని యువతి ఆత్మహత్య

బీ.వెల్లెంల (నార్కట్‌పల్లి), జనవరి 02: కుటుంబ సమస్యల నేపథ్యంలో జీవితంపై విరక్తి చెందిన ఓ వివాహిత ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఈ సంఘటన మండలంలోని బీ.వెల్లెంలలో సోమవారం రాత్రి జరిగింది. ఎస్ఐ గోవర్ధన్‌ తెలిపిన వివరాల ప్రకారం..బీ.వెల్లెంల గ్రామానికి చెందిన దామెర లక్ష్మమ్మ(32) భర్త వెంకన్న కొన్నేళ్లుగా మద్యానికి బానిసై నిత్యం ఘర్షణ పడేవాడు.

సోమవారం రాత్రి కూడా తాగుడు మానుకోవాలని వెంకన్నను లక్ష్మమ్మ కోరడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన లక్ష్మమ్మ ఇంట్లో నిప్పంటించుకోంది. గమనించిన చుట్టూ పక్కల వారు లక్ష్మమ్మను నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆస్పత్రిలో మంగళవారం మృతి చెందింది. మృతురాలి తమ్ముడు ఐతరాజు లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

రైలు కింద పడి యువకుడు..

నల్లగొండ క్రైం, జనవరి 2: రైలు కింద పడి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మంగళవారం నల్లగొండ రైల్వే స్టేషన్‌ సమీపంలో జరిగింది. రైల్వే ఎస్ఐ అచ్యుత్తం తెలిపిన వివరాల ప్రకారం... యాదాద్రి జిల్లా బండసోమారం గ్రామానికి చెందిన కార్తి మహేష్ (25) నల్లగొండ రైల్వే స్టేషన్‌ పరిధిలోని హనుమాన్‌ నగర్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.గత నెలలో కూడా రైల్వే స్టేషన్‌ సమీపంలో తచ్చాడుతుండగా గమనించిన సిబ్బందిని అదుపులోకి తీసుకొని విచారించడంతో ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుసుకొని యువకుడికి కౌన్సిలింగ్ ఇంటికీ పంపించామన్నారు. అదే యువకుడు మంగళవారం రైలు కిందపడి మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి తండ్రి శివరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ ..

చిట్యాల, జనవరి2: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. ఏఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ అంబర్‌పేటకు చెందిన దేవరుప్పల శ్రీకాంత్‌ (22) గత నెల 31న గుంటూరు నుంచి మోటార్‌బైకుపై హైదరాబాద్ వెళ్తుండగా, అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీకాంత్‌ ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఏఎస్ఐ తెలిపారు.

తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు..

చిట్యాల, జనవరి2: తాటి చెట్టుపై నుంచి గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటన పెద్దకాపర్తిలో జరిగింది. ఎస్ఐ బాలగోపాల్ తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన వడ్డగాని భిక్షం(54) తాటిచెట్టు ఎక్కుతుండగా, జారిపడి అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.




భిక్షం మృతదేహం

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

నిడమనూరు, జనవరి2: మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఏ. రాధాకృష్ణమూర్తి మంగళవారం తీర్పు చెప్పారు. త్రిపురారం పోలీస్‌స్టేషన్ పరిధిలో గత నెల 13న పోలీసులు వాహనాల తనిఖీలో పలువురికి బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించగా త్రిపురారం మండల కేంద్రానికి చెందిన ఎండీ. హుస్సేన్ మద్యం సేవించి వాహనం నడిపినట్లు పోలీసులు గుర్తించి ఎస్ఐ ఆరీఫ్ కేసు నమోదు చేశారు. కాగా హుస్సేన్‌ ను మంగళవారం పోలీసులు నిడమనూరు మున్సిఫ్ కోర్టులో హాజరుపర్చగా నిందితుడికి మూడు రోజుల జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారని పోలీసులు వెల్లడించారు.

హస్తవ్యస్తం..



గ్రామ పంచాయతీలకు.. ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో.. కాంగ్రెస్ నాయకుల్లో అంతర్గత కుమ్ములాటలు రచ్చకెక్కుతున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు దక్కించుకోవడమే లక్ష్యంగా నేతల మధ్య గ్రూపు తగాదాలు బహిర్గతమై.. పరస్పర విమర్శలు.. ఆరోపణలు.. పత్యారోపణలతో కాంగ్రెస్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి..

- **కాంగ్రెస్‌లో కుమ్ములాటలు**
- **నేతల మధ్య అనైక్యత..**
- **ఉత్తమ్ వర్గీయులు వర్సెస్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వర్గం**

యాదాద్రి, జనవరి2: అధికార టీఆర్ఎస్‌కు గట్టి పట్టుగల యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్‌ను పటిష్ఠ పరిచి కలిసికట్టుగా పోరాడాల్సిన నేతల మధ్య అనైఖ్యత పార్టీక్యాడర్‌ను అయోమయానికి గురిచేస్తోంది. జిల్లాలోని 16మండలాల్లో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తిగా, తుంగతుర్తి, మునుగోడు నియోజకవర్గాల్లో రెండేసి, నకిరేకల్ నియోజకవర్గంలో ఒక్క మండలం విస్తరించి ఉన్నాయి. భువనగిరి పార్లమెంట్ పరిధిలోగల ఈఐదు అసెంబ్లీ నియోజకవర్గాల తో పాటు ఎంపీ స్థానానికి అధికార టీఆర్ఎస్ ప్రాతినిథ్యం వహిస్తోంది. టీఆర్ఎస్‌కు బలమైన పట్టుగల ఈ నియోజకవర్గాల్లో బలమైన ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ కాంగ్రెస్. అయితే రాబోయే ఎన్నికల్లో ఈ స్థానాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిత్వాలపై ప్రయత్నాలు.. నియోజకవర్గాల్లో పట్టుకోసం తాపత్రయం కారణంగా కొన్ని చోట్ల రెండు గ్రూపులుగా.. మరికొన్ని చోట్ల తటస్థ నేతలతో కలిపి చూస్తే మూడు ముక్కల ఆటగా.. కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు కొనసాగుతున్నాయి.

రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో ఆది నుంచి టీపీసీసీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, సీఎల్పీ ఉప నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు మధ్య వర్గవిభేదాలు కొనసాగుతున్నాయి. ఒకరిపైఒకరు బహిరంగంగానే విమర్శలు చేస్తూ వస్తున్నారు. టీపీసీసీ మార్పు కూడ జరుగుతుందనే ప్రచారం చేశారు. అయితే రాష్ట్రస్థాయిలోని వర్గవి భేదాలు ప్రస్తుతం జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయికి చేరుకున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అనుకూల వర్గీయులు ఒక బలమైన గ్రూపుగా కార్యకలాపాలు కొనసాగిస్తుండగా.. ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన అనుచరులతో మరో గ్రూపుగా ఏర్పడ్డారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో పాటు మునుగోడు నియోజకవర్గానికి చెందిన కే.శే.రాజ్యసభ సభ్యుడు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కూతురు పాల్వాయి స్రవంతి, తుంగతుర్తిలో నియోజకవర్గంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని వ్యతిరేకిస్తూ తమ అనుచరవర్గంతో ప్రత్యేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.


కాంగ్రెస్‌లో ఇన్ చార్జిల వ్యవస్థ లేదు: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

ఎన్నికల్లో పార్టీ టికెట్‌పై పోటీచేసిన అభ్యర్థులే నియోజకవర్గ బాధ్యతలు చూస్తారని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇటీవల అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ పెట్టిన భువనగిరి, మునుగోడు ఇన్ చార్జిను మిగతావారు గుర్తించడం లేదని, ఈ నియోజకవర్గంలో మీరే పోటీ చేస్తారంటూ అక్కడక్కడ ఉత్తమ్ ప్రకటిస్తున్నదానికి కూడ ఆమోదం ఉండదని అంటున్నారు. భువనగిరి పార్లమెంట్, ఏడుఅసెంబ్లీ పార్టీకి బలమైన అభ్యర్థులను పెట్టి గెలిపిస్తామని దీమా వ్యక్తం చేస్తున్నారు.

కార్యకర్తలను అయోమయానికి గురిచేయడానికే: ఉత్తమ్ వర్గీయులు

యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులను అయోమయం చేయడానికే ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శలు చేస్తు న్నారని ఉత్తమ్ వర్గీయులు అంటున్నారు. అధిష్ఠానం ఆమోదంతో నియమించిన టీపీసీ సీని, దాని కింద పార్టీ కోసం పనిచేస్తు న్న నాయకులను గౌరవించాలని సూచిస్తున్నారు. సొంతపార్టీ నేతలను విమర్శించి ప్రతిష్ఠ దెబ్బతీసేలా చేస్తున్నవ్యాఖ్యలపై రాష్ట్ర వ్యవహా రాల ఇన్ చార్జి కుంతియాకు ఫిర్యాదు చేస్తా మంటున్నారు. అయితే అద్దంకి దయాకర్, జానారెడ్డి ముఖ్యఅనుచరుడు మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి వంటి సీనియర్‌నాయకులు మాత్రం రెండు గ్రూపులకు సమదూరంగా ఉంటున్నారు.

నియోజక వర్గంలో పట్టుకోసం పాట్లు..



దేవరకొండ, జనవరి 2: నల్లగొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గం గతంలో కాంగ్రెస్‌పార్టీకి కంచుకోటగా ఉండేది. పార్టీ నుంచి గెలుపొందిన ప్రజా ప్రతి నిధులు, నాయకులు గతంలో టీఆర్ఎస్‌లో చేరారు. దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ సైతం 2014 ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థిగా కాంగ్రెస్ పొత్తు ఉండడంతో గెలు పొందాడు. జడ్పీచైర్మన్ బాలునాయక్‌సైతం కాంగ్రెస్ పార్టీనుంచే చందంపేట జడ్పీటీసీగా గెలిచి జడ్పీచైర్మన్ గా బాధ్యతలు చేపట్టి, ఆ తరువాత టీఆర్ఎస్‌లో చేరారు. కాగా దేవరకొండ నియోజకవర్గంలో పట్టుకోసం కాంగ్రెస్ నేతలు కృషిచేస్తున్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ భిల్యానాయక్ ఇటీవల కాంగ్రెస్‌లో చేరడంతో దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పుంజుకుంది. పార్టీ దేవరకొండ నియోజవర్గ ఇన్ చార్జిగా కేతావత్ జగన్ లాల్ నాయక్, వడ్త్య రమేష్‌నాయక్, నేనావత్ కిషన్ నాయక్‌లు సైతం కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు వెళుతున్నారు. ఇటీవల కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దేవరకొండలో భారీ ర్యాలీ, సభ నిర్వహించడంతో కాంగ్రెస్ శ్రేణు ల్లో నూతనోత్సాహం నింపినట్టయింది.

సాగర్ నియోజకవర్గంలో ఊరట...

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కుందూరు జానారెడ్డి మూడు దశాబ్దాలుగా పట్టుకొనసాగిస్తున్నారు. ఆయనకు ముఖ్య అనుచరులుగా ఉన్న ఐదారుగురు ముఖ్యనేతలు అధికార టీఆర్ఎస్‌లోకి వెళ్లారు. జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి సైతం టీఆర్ఎస్‌లోకి వెళ్లడంతో జానారెడ్డికి ప్రథమ, ద్వితీయ శ్రేణి నాయకుల కొరత ఏర్పడింది. అదేసమయంలో లింగారెడ్డి మళ్లీ కాంగ్రెస్‌లో చేరడంతో జానారెడ్డికి ఊరట లభించింది. జానారెడ్డి తనయుడు కుం దూరు రఘువీర్‌రెడ్డి నియోజకవర్గంపై పట్టు సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు.

మిర్యాలగూడెంలో అయోమయం..

మిర్యాలగూడ, జనవరి 2: మిర్యాలగూడ నియోజకవర్గంలో పార్టీ నుంచి అధికార టీఆర్ఎస్‌లోకి నేతలు భారీగా వలసలు వెళ్లారు. దీంతో నియోజకవర్గంలో గతంలోని ద్వితీయ శ్రేణి నాయకత్వమే పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌కు మిర్యాలగూడ నియోజకవర్గం కంచుకోటగా ఉండేది. కాంగ్రెస్ తరపున గెలుపొందిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధికార టీఆర్ఎస్‌లోకి వెళ్లే సమయంలో ఒక జడ్పీటీసీ మినహా తక్కిన ఎంపీపీలు, జడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు పార్టీ ఫిరాయించారు. దీంతో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌నాయక్, దామరచర్ల జడ్పీటీసీ శంకర్‌నాయక్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ.కరీంలు పార్టీ కార్యక్రమాలను నడిపిస్తున్నారు. గతంలో జానారెడ్డి నియోజకవర్గ నేతలతో నిత్యం టచ్ లో ఉండేవారు. ఇటీవల నియోజకవర్గంపై దృష్టిపెట్టకపోవడంతో సీఎ ల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గ నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు.

పేటలో ఎవరికి టికెట్ వచ్చినా ఓకే..

(ఆంధ్రజ్యోతి, సూర్యాపేట) సూర్యాపేట జిల్లా కాంగ్రెస్‌లో సమైక్యత రాగం వినిపిస్తోంది. నల్లగొండ జిల్లాలో అభిప్రాయ భేదాలు ఉంటే ఇక్కడ మాత్రం అందరూ కలిసికట్టుగా పని చేయడానికి అంగీకరించారు. సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ టికెట్ ఎవరికి వచ్చినా టి కెట్ దక్కని వారు పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గత ఎన్నికల్లో పోటీ చేసిన అద్దంకి దయాకర్‌తో పాటు గుడిపాటి నర్సయ్య, అన్నెపర్తి జ్ఞానసుందర్, వడ్డెపల్లి రవి టికెట్ ఆశిస్తున్నారు. అద్దంకి దయాకర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. స్థానికంగా మిగిలిన నాయకులు నియోజక వర్గంలో అందుబాటులో ఉన్నారు. కోదాడ నియోజక వర్గంలో పద్మావతీఉత్తమ్ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టిపె ట్టడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. 100 పడకల ఆసుపత్రి, సాగర్ ఎడమకాల్వ ఎత్తి పోతల పథకాలు నేటికీ మంజూరు కాలేదు. కానీ కార్యక్రమాలకు మాత్రం హాజరవుతున్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్‌నగర్‌లో ఎలాంటి గ్రూపులు లేవు. ఇతర నాయకులు టికెట్ ఆశించే పరిస్థితి కనిపించడం లేదు. మొత్తం మీద వచ్చేసారి ఎన్నికల్లో టికెట్ ఎవరికి లభించినా మద్దతు మాత్రం అందరూ ఇవ్వాలనే అభిప్రాయానికి వచ్చారు.

సమాచారం



● యాదాద్రి


ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహానివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.



● సాగర్

నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం: 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 541.30 (అడుగులు) (191.04 టీఎంసీలు)

నీటి విడుదల
ఎడమ కాల్వ : 7029 క్యూసెక్కులు
కుడి కాల్వ : 9354 క్యూసెక్కులు
జలవిద్యుత్ కేంద్రం: నిల్
ఎస్ఎల్‌బీసీ : 2200 క్యూసెక్కులు
రివర్స్ పంపింగ్ : 4398 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 23101 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 1167 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం: 869.80అడుగులు



● మూసీ

నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 645 అడుగులు
ఇన్‌ఫ్లో : 20 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 635 క్యూసెక్కులు



● పులిచింతల

పూర్తిస్థాయి నిల్వ: 45.7 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 5.66 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 592 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 2391 క్యూసెక్కులు



● శాలిగౌరారం

పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం 20 అడుగులు

పనులు డొల్ల...

మిషన్ కాకతీయ గుల్ల!

- మొదటి, రెండో విడతలో 274 పనులు పెండింగ్
- మూడో విడతలో కొనసాగుతున్న 723 పనులు
- పలు చెరువుల పునరుద్ధరణలో అక్రమాలు
- ఒక్క కేసు కూడా నమోదు చేయని ఐబీ అధికారులు
- కాకి లెక్కలతోనే సరి



తిప్పర్తి మండలంలోని పజ్జూరు గ్రామంలో అక్రమాలు చోటు చేసుకున్న చెరువు ఇదే...

నల్లగొండ, జనవరి 1 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చెరువుల పునరుద్ధరణ పనుల్లో అక్రమాలతో లక్ష్యం నెరవేరకపోగా కోట్ల రూపాయల నిధులు పక్కదారి పడుతున్నాయి. భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీ‌ష్‌రావు వారానికి ఒక్కసారైనా మిషన్ కాకతీయపై సమీక్ష నిర్వహిస్తూ పనుల వేగం, నాణ్యతపై దృష్టి సారిస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తోంది. 2014-15లో తొలి విడత చేపట్టిన పనుల్లో ఇంకా 5 చెరువుల పనులు మిగిలే ఉన్నాయి. ఏటా వర్షాకాలానికి రెండు నెలల ముందు పనులు చేపట్టడం, ఆ పనులు కూడా సరిగా పూర్తి చేయకపోవడం, ఇంతలో వానలు కురిస్తే వాటిని నిలిపివేయడం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితుల్లో కాంట్రాక్టర్లు చేపట్టిన పనిని గుర్తించడం కష్టం. అయితే పనులు పూర్తి చేశామని, వర్షం కారణంగా మళ్లీ పూడికతో చెరువు నిండిందని తప్పుడు సమాచారం ఇస్తూ కాంట్రాక్టర్లు బిల్లులు డ్రా చేసుకుంటున్నారు. దానికి సహకరించేందుకు వారు అధికారులను మచ్చిక చేసుకుంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో మూడు విడతల్లో...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు విడతల్లో మిషన్ కాకతీయ పనులు సాగాయి. తొలి విడతలో 843 చెరువులకు రూ.334 కోట్లతో పరిపాలనా ఆమోదం లభించింది. వాటిలో 830 చెరువులకు టెండర్లు పిలిచి, 807 చెరువులకు అగ్రిమెంటు చేశారు. 802 చెరువుల పనులు పూర్తికాగా, 5 చెరువుల పనులు యాదాద్రిలో ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. రెండో విడతలో 1063 చెరువులకు రూ.454.33 కోట్లతో పరిపాలనా ఆమోదం పొందగా, 1062 చెరువులకు అగ్రిమెంటు చేశారు. అందులో 1060 పనులు చేపట్టగా, 791 పనులు పూర్తి కాగా, 269 చెరువుల పనులు కొనసాగుతున్నాయి. కాగా మిగిలిన పనులు ఎప్పటికి పూర్తవుతాయో అధికారుల వద్ద కూడా సమాచారం లేదు. మూడో విడతలో 951 చెరువుల్లో పునరుద్ధరణకు ప్రతిపాదనలు చేయగా, 866 పనులకు పరిపాలనా ఆమోదం లభించింది. అందులో 858 చెరువులకు టెండర్లు పిలవగా, 829 చెరువులకు అగ్రిమెంటు చేశారు. 823 చెరువుల పనులు జరుగుతున్నాయి. నాలుగో విడతలో 565 చెరువులకు ప్రతిపాదనలు పంపి, రూ.319.77 కోట్లతో నివేదికలిచ్చారు. వాటికి ఈ నెలాఖరులోగా అనుమతులు రాగానే ఈ నెల తొలి వారంలో పనులు ప్రారంభించనున్నారు.

సకాలంలో పనులు ప్రారంభంకాక..

చెరువుల పునరుద్ధరణ పనులు ప్రతిసారి ఆలస్యంగా ప్రారంభమవుతున్నాయి. వర్షాకాలం సమీపించే సమయంలో టెండర్లు పిలవడం, కాంట్రాక్టర్లు సకాలంలో పనులు మొదలు పెట్టకపోవడంతో పనులన్నీ అర్ధాంతరంగా ఆగడం లేదా, జాప్యం చోటుచేసుకోవడం జరిగింది. తొలి, రెండో, మూడో విడతలోని కొన్ని చెరువుల పనులు ఇంకా సాగుతుండటం అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణం. ఇక తాజాగా, ప్రభుత్వం ఈ నెల మొదటి వారంలోనే పనులు ప్రారంభించాలని ఆదేశించడంతో టెండర్లను సకాలంలో పిలవడమే గాక అగ్రిమెంట్లను వెనువెంటనే చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. పనులు సకాలంలో ప్రారంభమైతేనే ఆశించిన స్థాయిలో వేగంగా సాగి వర్షాకాలం నాటికి పునరుద్ధరణ పూర్తయి వర్షం, వరద నీరు నిల్వ ఉండే అవకాశం ఉంది.

అక్రమాలు జరిగినా...

నల్లగొండ నియోజకవర్గంలోని తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామంలో మూడో విడత చేపట్టిన చెరువు పునరుద్ధరణ పనుల్లో అక్రమాలు చోటుచేసుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా మట్టి తవ్వకాలు చేసిన కాంట్రాక్టర్ మరో రోడ్డు పనుల కాంట్రాక్టు కూడా చేశాడు. గడ్డికొండారం-కొర్వోనిగూడెం రోడ్డు పనులను చేపట్టిన అతడు పజ్జూరు పెద్ద చెరువు నుంచి తీసుకెళ్లిన మట్టి పోశాడు. చెరువులో కొంత మట్టి తవ్వి మిషన్ కాకతీయ పనులు పూర్తయినట్టు బిల్లులు పెట్టుకున్నాడు. అదే విధంగా రోడ్డు పనుల కోసం మట్టి కొనుగోలు చేసినట్టు చూపి మరో బిల్లు పెట్టాడు. అధికారుల సూచనల మేరకు చెరువులో మట్టి తవ్వాల్సి ఉండగా, రోడ్డు కోసం తవ్విన మట్టినే చూపి పని పూర్తయినట్టుగా అధికారులను మచ్చిక చేసుకున్నాడు. ఇక చండూరు మండలం నెర్మట, దోనిపాముల గ్రామాల్లో ఉపాధి పనుల కోసం తవ్విన గుంతలను లెవల్ చేసి మిషన్ కాకతీయ కింద బిల్లులు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలా జిల్లాలో చెరువుల పనుల్లో అక్రమాలు జరిగినా అధికారులు పట్టించుకోకుండా కాగితాలపై కాకి లెక్కలు చూపారు. అంతేగాక అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్క కాంట్రాక్టర్‌పై కేసులు పెట్టిన దాఖలాలు గానీ, రికవరీ గానీ చేయకపోవడం గమనార్హం.

యాదాద్రిలో కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు



వటపత్రశాయి అలంకారసేవకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

యాదాద్రి టౌన్, జనవరి 2 : యాదాద్రి శ్రీ లక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో అధ్యయనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం లక్ష్మీనారసింహుడిని బాలకృష్ణుడిగా అలంకరించి వటపత్రంపై పవళింపజేసి సేవోత్సవాన్ని నిర్వహించారు. అర్చకబృందం, వేదపండితుల, రుత్వికస్వాములు వేదమంత్రోచ్ఛరణలు.. నాలాయర దివ్య ప్రబంధ పఠనాలు.. మంగళవాయిద్యాల మధ్య అలంకార సేవోత్సవం వైభవంగా జరిగింది. సృష్టికి మొదలు భగవానుడు సమస్త ప్రకృతిని, జీవరాశిని తన ఉదరములో దాచుకుని తన కాలి బొటన వ్రేలును నోటిలో పెట్టుకుని సమస్తజీవరాశికి అమృత బిందువులను ప్రసాదించిన తీరును ఆచార్యులు భక్తులకు వివరించారు. లక్ష్మీనృసింహుడిని పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి వటపత్రంపై శయనించిన చిన్ని కృష్ణుడిని పుష్పాలంకృతమైన పల్లకి సేవలో భక్తులు సేవించారు. సాయంత్రం వేళ దివ్యప్రబంధ పారాయణాలు, నిత్య పూజలు చేపట్టిన అర్చకులు స్వామిని పరమపదనాథుడిగా అలంకరించి బాలాలయంలో ఊరేగించారు. ఆళ్వారాదులు పరమపదనాథుడిని (వైకుంఠనాథుడిని) స్తుతించిన దివ్యప్రబంధ పాశుర పఠనం చేస్తూ రుత్వికులు, అర్చకబృందం చేపట్టిన ఈ వేడుకలు ఆద్యంతం భక్తిభావంగా సాగాయి. ఈ వైదిక పర్వాలను దేవస్థాన స్థానాచార్యులు సందుగుల రాఘవాచార్యులు, ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కారంపూడి నర్సింహాచార్యులు, ఉప ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, చింతపట్ల రంగాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, వేద పండితులు, అర్చకులు నిర్వహించారు. ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తి, ఈవో ఎన్.గీతారెడ్డి పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడు ఆంజనేయుడుకి ఆకుపూజ

3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథ : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్ వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू

ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



సంక్షిప్తం



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

డిండి, జనవరి2: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు జడ్పీచైర్మX బాలునాయక్ మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన నిధులు రూ.5 లక్షలు కేటాయించి భక్తుల సౌకర్యార్థం కమ్యూనిటీహాల్ నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు డి.వెంకటేశ్వరరావు, మల్‌రెడ్డి విష్ణువర్ధX రెడ్డి, కుర్మారెడ్డి, శశిధర్‌రెడ్డి, పోలం లక్ష్మణ్, పాపానాయక్, ఎం.ఎ.ఖలీం, లక్ష్మణ్, వరికుప్పల రవి, శ్రీనివాసరావు, గడ్డమీది సాయి, కాశయ్య, వీరమోని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండలో డాక్టర్ల సమ్మె

దేవరకొండ, జనవరి 2: ఇండియX మెడికల్ అసోసియేషX పిలుపు మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు దేవరకొండలో డాక్టర్లు ఒక్క రోజు సమ్మె నిర్వహించారు. మంగళవారం దేవరకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషX అధ్యక్షులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, డాక్టర్ రాములునాయక్, డాక్టర్ రవి తదితరలు మాట్లాడారు.



448వ రోజుకు మండల దీక్షలు

చండూరు, జనవరి2: గట్టుప్పల మండల ప్రకటన త్వరలో చేస్తారనే నమ్మకం తమకుందని మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం అన్నారు. మంగళవారం నిర్వహించిన 448వ నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల సాధన కమిటీ నాయకులు బీమగాని మల్లేశం, బీపీఎల్ గౌడ్, రాపోలు సత్తయ్య, కర్నాటి అబ్బయ్య, వావిళ్ళ వెంకటయ్య, బీమగాని మల్లేశం, రాపోలు సత్తయ్య, నీళ్ళ నర్సింహ, ఎల్‌ఐసీ రాము పాల్గొన్నారు.

కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలి

కేతావతX బీల్యానాయక్

చింతపల్లి, జనవరి 2: సీఎం కేసీఆర్ నియంత పాలనకు రాబోవు రోజుల్లో ప్రజలు చరమగీతం పాడడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కేతావతX బీల్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని వింజమూరు గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. గత ఎన్నికలకు ముందు పేద ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు, ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరించాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు 4 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ ప్రభుత్వ వారికి ఎలాంటి సహాయం అందించలేదన్నారు. పేద ప్రజలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. గిరిజనులకు 12 శాతం కల్పిస్తామని మాయమాటలు చెప్పిన కేసీఆర్, రిజర్వేషన్లు ఇవ్వకపోగా ఆదివాసీలు, గిరిజనుల మధ్య తగాదా పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. 2019లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడంతోపాటు ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుంజ వెంకట్‌నారాయణ, గడ్డం పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్‌యాదవ్, రావు వెంకటనర్సింహారావు, గోవర్ధనాచారి, ఈరటి బ్రహ్మం యాదవ్, వి.శంకర్‌నాయక్, బిచ్చునాయక్, ఎ.జంగయ్య గౌడ్, ఎ.రవికుమార్, జి.వెంకటయ్య, రవికుమార్, సురేష్, సాయిలు, ఎండి.అజహర్, ఎండి.ఇంతియాజ్, ఎండి.ముషవర్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న బిల్యానాయక్



బీల్యానాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

బీల్యా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

మండలంలోని వింజమూరు గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంగళవారం బీల్యానాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు: రామకృష్ణ

మర్రిగూడ, జనవరి 2: వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుతX ను అందించి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడయ్యాడని టీఆర్ఎస్ జిల్లా నాయకులు బచ్చు రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ముందుకెళుతున్నాడని పేర్కొన్నారు. రైతులు 24 గంటల విద్యుతX ను పొదుపుగా వాడుకోవాలని, ఆటోమెటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకొని సూచించారు. సమావేశంలో పగడాల యాదయ్య, లక్ష్మీజీ, మంగ్తా, జగX , రమేష్ పాల్గొన్నారు.

24గంటల కరెంటు రైతులకు వరం..

మునుగోడు: సీఎం కేసీఆర్ 24గంటల నిరంతర కరెంటును అందించడం రైతాంగానికి గొప్ప వరమని టీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం సత్యం అన్నారు. మంగళవారం మునుగోడులో విలేకరులతో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు పూల వెంకటేశం, గంగుల రాములు, దాసరి లింగస్వామి, శేఖర్, దాసరి రవి, గంగుల వెంకన్న, వెంకట్‌రెడ్డి, గుర్రం లక్ష్మయ్య, తీగల నర్సింహ, చీమల రాజు, బొజ్జ శ్రీను, లెంకల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చండూరు: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఛామలపల్లి ఎంపీటీసీ నేర్లకంటి రవి అన్నారు. మంగళవారం చండూరులో విలేకరులతో ఆయన మాట్లాడారు సన్నకారు రైతులు తమకున్న కొద్దిపాటి పొలంలో ఉన్న చిన్నపాటి బోరుతో వ్యవసా యం చేస్తున్నారని, కానీ ప్రభుత్వ నిర్ణయం తో భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. దీంతో భవిష్యతX లో రైతుకు తీవ్రనష్టం వాటిల్లుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రైతుకు ప్రయోజనం చేకూరే నిర్ణయం తీసుకోవాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.



మర్రిగూడలో మాట్లాడుతున్న రామకృష్ణ

వైభవంగా చర్చి మహోత్సవాలు



విద్యుతX కాంతులతో విరాజిల్లుతున్న కమ్మగూడెం చర్చి

మునుగోడు, జనవరి2: మునుగోడు పరిధిలోని కమ్మగూడెం ఏసునామకరణం దేవాలయం(చర్చి) మహోత్సవాలు వైభవంగా జరుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం దివ్యపూజలో మత బోధకులు భక్తితో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కరుణామయుడు ఏసుక్రీస్తు బోధించిన శాంతి సందేహాలను హితబోద చేశారు. ప్రేమ, కరుణ, వంటి మార్గాల ఆచరణతో శాంతి, సౌభాగ్యాలు లభిస్తాయని పేర్కొన్నారు. విశ్వాసంతో ఆచరించి ప్రభువు కృపకు పాత్రులు కావాలని సూచించారు. ఏసు కరుణ కటాక్షాలతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్ధిం చారు. స్థానిక చర్చి విచారణ గురువు ఫాదర్ ఎం.థానయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ మేడుకల్లో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి ఐఎఫ్ఎస్ డాక్టర్ చింతపల్లి రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మంగళవారం సాయంత్రం బాలయేసు, మేరిమాత ఉత్సవ విగ్రహాల ప్రతిమ లను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో బ్యాండ్ వ్యాయిద్యాల మధ్య గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆనందోత్సవాల నడుమ యువత పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కాగా చర్చి ఆవరణలో దుకాణాలు వెలిశాయి. ఏసునామకరణ చర్చి రంగురంగుల విద్యుతX కాంతులతో విరాజిల్లుతోంది.

కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ఏ.రాములు, ఫాదర్లు సీఐ ఆంటోని, అలెగ్జాండర్, ఇన్నయ్య, బాలప్రసాద్, ఆరోగ్య రాజు, కురపాటి జోగయ్యతోపాటు మకన్యలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.



ఐఎఫ్ఎస్ డాక్టర్ రాజశేఖర్‌ను సన్మానిస్తున్న ఫాదర్లు, మేరిమాత వేషధారణలో చిన్నారులు

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

దేవరకొండ, జనవరి 2: మహారాష్ట్రలో దళితులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ దళిత యువసేనా ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండలో నల్ల బ్యాడ్జీలతో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కంభాలపల్లి వెంకటయ్య, దళిత యువజన జేఏసీ అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాట్లాడుతూ మహారాష్ట్రలోని భీమాకోరేగావ్ ప్రాంతంలో దళితులపై ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ నాయకులు దాడికి పాల్పడాన్ని వారు ఖండించారు. దళితులపై దాడులకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆరేకంటి యేసయ్య, చాట్ల ఆంజనేయులు, ప్రశాంతX , వినోద్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయానికి కొనసాగుతున్న రద్దీ

కనగల్, జనవరి 2: మండలంలోని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావటంతో వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. చీర, సారే వడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. పలువురు భక్తులు బోనాలను తెచ్చి నైవేద్యాలను భక్తిశ్రదలతో సమర్పించారు. శివుని విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. భక్తులరద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో చైర్మనX గణేష్‌గౌడ్, ఈవో విశ్వనాథశర్మ, అర్చకులు మల్లాచారి, శ్రవణ్‌కుమారాచార్యులు, సుదర్శణాచార్యులు, ఫణి పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో రాష్ట్రంలోనే..

జిల్లాకు మొదటి స్థానం

» కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ » గొర్రెలను తరలిస్తే ఊరుకోం

నల్లగొండ టౌన్, జనవరి 2: లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ పథకంలో రాష్ట్రంలోనే జిల్లా మొదటిస్థానంలో ఉందని కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. తన చాంబర్‌లో మంగళవారం పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్, ట్రాన్స్‌పోర్ట్, మార్కెటింగ్ శాఖల అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఇతర జిల్లాలనుంచి జిల్లాకు వచ్చిన గొర్రెలను ఇతర జిల్లాలకు తరలించటం సహించమన్నారు. తరలించే వారిపై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గొర్రెలను తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేసిన సంతల వద్ద తనిఖీలు నిర్వహిస్తుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గొర్రెల పంపిణీ కార్యక్రమం అమలుకోసం హైదరాబాద్ నుంచి ఏడీవో అశోక్‌కుమార్ వచ్చారని, ఆయన గిరిజన సంక్షేమ అధికారి నరోత్తమ్‌రెడ్డితో కలిసి జిల్లాలో గొర్రెల యూనిట్లను తనిఖీ చేస్తారన్నారు. ఇప్పటికే వాడపల్లి పాయింట్ వద్ద జిల్లా నుంచి గొర్రెలను అనుమతి లేకుండా తరలిస్తున్న 22 వాహనాలను పట్టుకున్నామని, వాటికి సంబంధించిన బాధ్యులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్వో ఖీమ్యా నాయక్, ఏడీహెచ్ రమేష్, చీఫ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు, సీఐ ఆదిరెడ్డి, ఏడీ కలీం, పోలీసు, ఎక్సైజ్, రవాణా, మార్కెటింగ్, పశు సంవర్ధకశాఖల అధికారులు పాల్గొన్నారు.

సామాజిక సేవ.. అందరి బాధ్యత

జిల్లాలో కొనసాగుతున్న పరిశ్రమలు తమకు వచ్చిన లాభాల్లో కొంతభాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పేద విద్యార్థుల అభ్యున్నతికి ఉపయోగించేందుకు ముందుకు రావటం అభినందనీయమని కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద జిల్లాలోని వివిధ పరిశ్రమల వారితో మంగళవారం కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ దామరచర్ల వారు రూ.20 లక్షల వ్యయంతో జడ్పీహెచ్ఎస్ దామరచర్ల, కొండపాడు, వేములపల్లి, అడవిదేవులపల్లి పాఠశాలలకు 120చొప్పున డ్యూయల్ డెస్కులు, జడ్పీహెచ్ఎస్ వాడపల్లికి 49 డ్యూయల్ డెస్కులు, టీవీఆర్ బాలికల కళాశాలకు ఒక ఆర్వో ప్లాంటును మార్చి 31 వరకు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. పెన్నా సిమెంట్స్ లిమిటెడ్ దామరచర్ల వారు రూ.15 లక్షల వ్యయంతో వెనుకబడిన వసతి గృహానికి నిధులు సమకూర్చనున్నట్లు తెలిపారు. నాట్కో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ నాగార్జున సాగర్ వారు పులిచర్లలో గిరిజన బాలుర హాస్టల్‌కు కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు రూ.11లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. న్యాస్ ల్యాబొరేటరీస్, చిట్యాల రూ.6లక్షలు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రూ.3లక్షలు, దశమి ల్యాబొరేటరీస్ చిట్యాల రూ.4 లక్షలు, హిందీస్ ల్యాబొరేటరీస్ చిట్యాల రూ.4లక్షలు, రాఘవేంద్ర ఫెర్రో అల్లాయ్స్ కట్టంగూరు రూ.1 లక్ష, వీఎస్‌కే వారు రూ.1లక్ష తమ వంతుగా కాంట్రిబ్యూషన్ చేసేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. సమావేశంలో డీఈఓ చైతన్య జైని, డీఐసీ జీఎం కోటేశ్వర్‌రావు, పొల్యూషన్ కంట్రోల్ ఈఈ జవహర్‌లాల్, డీటీడబ్ల్యూవో నరోత్తమ్‌రెడ్డి, వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

భూ రికార్డుల ప్రక్షాళన..

గత నాలుగు మాసాల నుంచి రెవెన్యూ సిబ్బంది అంతా కష్టపడి యుద్ధ ప్రాతిపదికన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ జిల్లాలోని ఆర్డీవోలు, తహసీల్దార్లు, టీమ్ లీడర్లతో కలెక్టరేట్‌నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

పది ఫలితాల్లో.. జిల్లాను ముందుంచాలి

● డీఈవో చైతన్య జైని

నల్లగొండ విద్య, జనవరి 2: పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధంచేసి ఫలితాల్లో జిల్లాను ముందుం చాలని డీఈవో చైతన్య జైని అన్నారు. టీపీయూఎస్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2018 క్యాలెండర్, డైరీని మంగళవారం ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయులు కష్టపడి పనిచేసి, ప్రభుత్వ విద్య బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అలుగుపల్లి పాపిరెడ్డి, తెలకలపల్లి పెంటయ్య, రాష్ట్ర కార్య దర్శి ఇరుగు శ్రీరాములు, నాయకులు బుర్రి గోపాల్‌రెడ్డి, కంచనపల్లి విజయ్‌కుమార్, పులిమామిడి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

అంధుల అభ్యున్నతికి చేయూతనందించాలి

నల్లగొండ క్రైం, జనవరి 2: అంధ విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని ఏఎస్పీ పద్మనాభరెడ్డి సూచించారు. కెనడాకు చెందిన ఎన్నారై శ్రీహరిరెడ్డి, సునీతారెడ్డిలు అంధుల పాఠశాలకు రూ.1లక్ష 1000 లను డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావుకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంధుల పాఠశాలను స్థాపించి విద్యార్థులను ఉన్నతంగా తయారు చేయటం అభినందనీయమన్నారు. ఎన్నారైలు సునీతారెడ్డి, దైద సంజీవరెడ్డి, శ్రీహరిరెడ్డి, నరేందర్‌రెడ్డిలను సన్మానించారు. కార్యక్రమంలో జగన్మోహన్‌రావు, ఏవో చంద్రశేఖర్, ఎన్నారై పిల్లలు రిత్విక్ రెడ్డి, ప్రతీక్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీజేఏసీ ఆధ్వర్యంలో..

రైతు అధ్యయన యాత్రలు



మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

నల్లగొండ విద్య, జనవరి 2 : టీజేఏసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో రైతు అధ్య యన యాత్రలు చేపట్టనున్నట్లు టీజేఏసీ స్టీరిం గ్ కమిటీ సభ్యులు కె. ధర్మార్జునX , కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక లెక్చరర్‌భవనX లో ఏర్పాటు చేసిన జేఏసీ విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. రైతాంగం విషయంలో ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య విధానాలను ఎత్తి చూపుతూ రైతాంగ సమస్యలపై జనవరి నెలలోనే యాత్రలు నిర్వహించున్నామన్నారు. గత సమైక్య పాలకుల మాదిరిగానే స్వయం పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రైతాంగ సమస్యలపై సమగ్రమైన అధ్యయనంచేసి దేశానికి వెన్నుముక అయిన రైతు, రైతాంగాన్ని కాపాడుకునే దిశగా పోరాటం సాగిస్తామన్నారు. సమావేశంలో పన్నాల గోపాల్‌రెడ్డి, గాజుల శ్రీనివాస్, సైదులు, సురేందర్ పాల్గొన్నారు.

ప్రిన్సిపాళ్ల అసోసియేషనX ..

రాష్ట్ర అధ్యక్షుడిగా నర్సిరెడ్డి

నల్లగొండ విద్య, జనవరి 2: తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల అసోసియేషనX రాష్ట్ర అధ్యక్షుడిగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మందడి నర్సిరెడ్డి ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన అసోసియేషనX రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మందడి నర్సిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అసోసియేషనX కు ఆయన సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి, విద్యార్థుల అభ్యున్నతికి, ప్రిన్సిపాళ్ల, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. నర్సిరెడ్డి ఎంపిక పట్ల డీఐఈవో హనుమంతరావు, కేపీఎం ఒకేషనల్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు గట్టుపల్లి అశోక్‌రెడ్డి, నరేందర్‌బాబు, అధ్యాపకులు హర్షం వ్యక్తంచేశారు.

మహిళల రక్షణే షీటీమ్ ధ్యేయం : ఎస్పీ

నల్లగొండ క్రైం, జనవరి 2: మహిళల రక్షణే ప్రధాన ధ్యేయంగా షీ టీమ్ పని చేస్తోందని ఎస్పీ డివి. శ్రీనివాసరావు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా షీటీమ్ ఆధ్వర్యంలో రూ పొందించిన క్యాలెండర్‌ను మంగళవారం పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా షీటీమ్ విస్తృతంగా పని చేస్తోందని, మఫ్టీలో ఉండి అకతాయిల చర్యలను పసిగడు తుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ పద్మనాభరెడ్డి, షీ టీమ్ ఇనX చార్జి, మహిళా పోలీస్ స్టేషనX సీఐ అనురాధ, ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది, రేవతి, ఊట్కూరి రమేష్, కె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



షీటీం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ, అధికారులు

సంక్షిప్తం..

కూలీ రేట్లు పెంచాలని వినతి

నల్లగొండ విద్య, జనవరి 2: కూలీ రేట్ల గడువు గత నెల 31తోనే ముగిసిందని వెంటనే కూలీ రేట్లను పెంచాలని కోరుతూ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియనX ఆధ్వర్యంలో మంగళవారం ఏసీఎల్ మహ్మద్ అలీంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియనX అధ్యక్షుడు పెండెం రాములు మాట్లాడుతూ డిసెంబర్ 23, 29న కూలీ రేట్ల పెంపుకోసం రెండు దఫాలుగా చర్చలు జరిపినా పరిష్కారం కాలేదన్నారు. కార్యక్రమంలో గంజి నాగరాజు, పసునూరి యోగానందం, దండెంపల్లి సత్తయ్య, గుండ్ల సతీష్‌కుమార్, చిట్టిపోలు వెంకటేశం, ఎస్‌కె. ఇక్బాల్, నాగయ్య పాల్గొన్నారు.

చేనేత కుటుంబాన్ని ఆదుకోవాలి

నల్లగొండ రూరల్, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి చేనేత కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య, సీపీఐ జిల్లాకార్యదర్శి పల్లా నరసింహారెడ్డి, వృత్తి సంఘం జిల్లా కన్వీనర్ పబ్బు వీరస్వామి డిమాండ్‌చేశారు. మంగళవారం స్థానిక చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగానే గత ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్లు, రుణాలు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో చేపూరి ధనుంజయ, రావిరాల గణేష్, వెంకటేశం, చుక్కయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించాలి

నల్లగొండ రూరల్, జనవరి 2: సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాలను అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం డీఈవో చైతన్యజైనికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు సిరసవాడ నరసింహ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గడాలె నరేష్, దాసోజు శ్రీరాములుచారి, వంగూరి ప్రశాంత్, పెరికేటి వెంకటాచారి, మల్లేష్ పాల్గొన్నారు.

జిల్లాలో అతి త్వరలో టీఎస్ కాప్ మొబైల్ అప్లికేషనX ప్రారంభం

నల్లగొండ క్రైం, జనవరి 2: నేరాలను వేగంగా అరికట్టేందుకు జిల్లాలో అతిత్వరలో టీఎస్ కాప్ మొబైల్ అప్లికేషనX ను ప్రారంభించనున్నట్లు ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. స్మార్ట్ పోలీస్ ఆఫీసర్‌గా మార్చే వ్యవస్థను రూపొందించే క్రమంలో పోలీస్ శాఖలోని అన్ని విభాగాల్లో 54 సేవలను ఒకే తాటిపైకి తీసుకొచ్చి ఇంటిగ్రేటెడ్ యాప్‌గా రూపొందించనున్నారని, ఈ యాప్‌ను డీజీపీ మహేందర్‌రెడ్డి హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభించారని తెలిపారు. 2018లో టెక్నికల్ పోలీసింగ్ వైపు దృష్టి సారించిన రాష్ట్ర పోలీస్ ఆ లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో భాగంగా ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు.

సంక్షిప్తం



మాజీ ఎమ్మెల్యే సతీమణికి నివాళి

త్రిపురారం, జనవరి2: మండలంలోని పెద్దదేవులపల్లిలో మాజీ శాసనసభ్యుడు గుండెబోయిన రామమూర్తి యాదవ్ సతీమణి లక్ష్మమ్మ రెండో వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బడుగుల లింగయ్యయాదవ్, నరేందర్, గుండెబోయిన వెంకన్న, పెద్దబోయిన శ్రీనివాస్‌యాదవ్, రాంచంద్రయ్య, ధనిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

జానాను కలిసిన కాంగ్రెస్ నాయకులు

హాలియా, జనవరి 2: సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డిని హాలియా పట్టణ కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జానారెడ్డి హాలియాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. జానాను కలిసిన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, నాయకులు కృష్ణ, నామని సుధాకర్, చందునాయక్ తదితరులు ఉన్నారు.

హాలియాలో గ్రామ జ్యోతి

హాలియా, జనవరి 2: అనుముల గ్రామ పంచాయతీలో మంగళవారం గ్రామ సభ, గ్రామ జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ అభివృద్ధి పనుల తీర్మానాలు చేసి ఆమోదించారు. కార్యక్రమంలో పాంపాటి శ్రీనివాస్, ముత్యాలు, మాకమళ్ల జంగయ్య, కుందూరు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి పాల్గొన్నారు.



ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

మిర్యాలగూడ రూరల్, జనవరి 2: బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగయ్యగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈ నెల 21న నిర్వహించే రాష్ట్రమహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రామకృష్ణగౌడ్, వెంకన్నయాదవ్, పాల్గొన్నారు.

చివరి భూములకు నీరు కరువు

- ముల్కలకాల్వకు చేరని సాగునీరు
- అడ్డగోలుగా డ్రాపుల నిర్మాణం
- అధికారుల పర్యవేక్షణ శూన్యం



రాయినిపాలెం వద్ద పిల్లకాల్వను తలపిస్తున్న మేజర్ కాల్వ

మిర్యాలగూడ రూరల్, జనవరి 1: పేరుకే ఆ ఊరు.. సాగునీరు మాత్రం చుక్క కూడా రాదు. సాగర్ ఎడమకాల్వ కింద ఉన్న ప్రధాన మేజర్ ముల్కలకాల్వ చివరిభూముల వరకు ఏనాడు సాగునీరు సక్రమంగా వచ్చిన దాఖలాలు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలో ముల్కలకాల్వ మేజర్ సుమారు 18కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది. సుమారు 16,500 ఎకరాల ఆయకట్టు ఉండగా 11వేల ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందుతోంది. డిజైన్ డిశ్చార్జి ప్రకారం 250 క్యూసెక్కుల నీరు ఇవ్వాల్సి ఉండగా, 175 క్యూసెక్కుల నీటిని అందిస్తున్నట్లు, ఒక్కో సమయంలో 150 క్యూసెక్కుల నీటిని మాత్రమే విడుదల చేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. ఆరుతడి పంటల కోసం ప్రభుత్వం సాగునీరు విడుదల చేసినా ప్రత్యామ్నాయ నీ టి వనరులను ఉపయోగించుకుంటూ వరిసాగుకు రైతులు సిద్ధమయ్యారు. ఈ స మయంలో అధికారుల చర్యలతో రైతులు నిరంతరం ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొంటున్నారు. ముల్కలకాల్వ మేజర్‌కింద పూర్తిస్థాయిలో సాగు చేయాలంటే డిజైన్ డిశ్చార్జి 250 క్యూసెక్కుల వరకు పెంచాల్సిన అవసరముందని పేర్కొంటున్నారు. కాల్వల ఆధునికీకరణ పేరుతో చేపట్టిన పనుల్లో ముల్కలకాల్వ చివర్లో కాల్వ విస్తీర్ణాన్ని తగ్గించినట్లు డ్రాపుల నిర్మాణం అడ్డగోలుగా నిర్మించినట్లు ఆరోపిస్తున్నారు. అక్రమ మోటార్లు ఏర్పాటు, నీటిని పక్కకు మళ్లిస్తున్నట్లు కింది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రాపుల నిర్మాణ పనుల పర్యవేక్షణ లేకపోవడంతో పనుల్లో నాణ్యత లోపించినట్లు, తూముల వద్ద రైతులకు ఇబ్బందికరంగా ఉండేలా పనులు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆరుతడి పంటలకోసం నీటిని విడుదల చేసినా, బోర్లు, బావుల సహకారంతో రైతులు వరిసాగుకు సిద్ధమయ్యారు. ఇచ్చేనీటిని సక్రమంగా కింది రైతులకు అందించేలా డ్రాపులు ఏర్పాటు చేయాలని తూముల నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

చివరి భూములకు నీరందాలి

ముల్కలకాల్వ మేజర్‌కింద చివరి భూములకు నీరు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. డ్రాపుల నిర్మాణంలో జరిగిన తప్పుడు విధానాలతో మా వ్యవసాయ భూములకు నీరు అందడంలేదు. మేజర్ నుంచి పర్యవేక్షణ చేపట్టి అక్రమ మోటార్లు, గండ్లు తొలగించాలి. మేజర్‌కు సాగునీరు అందించేలా డిజైన్ డిశ్చార్జి పెంచాలి.



- కె. శ్రీనివాస్ (రైతు)

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శంకర్

వేములపల్లి, జనవరి 2: విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్ విమర్శించారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జరిగిన ఎస్ఎఫ్ఐ ఆరో మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా ప్ర భుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేజీటుపీజీ ఉచిత విద్య హామీ ఇచ్చి మూడు సంవత్సరాలు గడిచినా అమలులో చేయడం లేదన్నారు. ఉద్యోగ ప్రకటనలు జారీ చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు రెమడాల క్రాంతి రణదేవ్, శి వ, చందు, రమేష్, కిషోర్, వైష్ణవి, శోభ, శ్రావణి, గోపి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు

విశ్వబ్రాహ్మణ అర్చక సంఘం కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ రూరల్, జనవరి 2: మండలంలోని వెంకటాద్రిపాలెంలో గల శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ పురోహిత అర్చక సంఘం డివిజన్ స్థాయి సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కొండోజు నవీనాచార్యులు ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సిద్ది వెంకటవీరబ్రహ్మచార్యులు, అధ్యక్షుడిగా కలకుంట్ల కోటాచార్యులు, ప్రధాన కార్యదర్శిగా సిద్ది పవనభువనేశ్వరశాస్త్రి, ఉపాధ్యక్షుడిగా గొట్టెముక్కల నర్సింహాచార్యులు, తోడోజు సుధాచార్యులు, సహాయ కార్యదర్శిగా అన్నభీమోజు శ్రీనాథ్‌చార్యులు, కోశాధికారిగా సలికలిమి శంకరాచార్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వెంకటాచార్యులు పాల్గొన్నారు.



సంఘం నూతన కార్యవర్గం

మంత్రికి శుభాకాంక్షలు టీఆర్ఎస్ తెలిపిన నాయకులు

హాలియా, జనవరి 2: విద్యుత్ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డికి సాగర్ నియోజకవర్గ టీఆర్ఎస్ నాయకులు కలిసి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సాగర్ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారికి మంత్రి సూచించారు. మంత్రిని కలిసిన కోటిరెడ్డి, ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, రామారావు ఉన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

గుర్రంపోడు, జనవరి 2: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్‌టీయూ ముందంజలో ఉంటుందని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో పూలమ్మతో కలిసి పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పద్మ, కలిమెల్ల రవీశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, యుగేందర్ పాల్గొన్నారు.

త్రిపురారం: మండల వనరుల కేంద్రంలో పీఆర్‌టీయు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీనాయక్, గోపీనాయక్, పరమేష్, కృష్ణయ్య, శ్రీనివాసులు, వెంకయ్య, పులిజాల విషకుమార్, రవీందర్, మమత, రాములు, మండల అధ్యక్ష, కార్యదర్శులు కిషోర్‌నాయక్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

శాస్త్ర పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

మిర్యాలగూడ టౌన్, జనవరి 2: విద్యార్థులు శాస్త్ర పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని ప్రముఖ వైద్యుడు జాడి రాజు అన్నారు. ప్రజా సైన్స్ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం చైతన్య ఉన్నత పాఠశాలలో నమ్మకాలు, నిజాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలను వీడి సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ కొండల్‌రెడ్డి మాట్లాడుతూ మ్యాజిక్ ప్రదర్శన ద్వారా ప్రజాసైన్స్ వేదిక ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయంతి, కందుకూరి సుదర్శన్ పాల్గొన్నారు.

ఘనంగా రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నాగార్జునసాగర్, జనవరి2: కాంగ్రెస్ పార్టీ యువనేత కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి యువసేన(టీపీసీఆర్) ఆధ్వర్యంలో మంగళవారం సాగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పీఏసీఎస్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగరాజు, శ్రీను, సంతోష్, హన్మంతరెడ్డి, మురళీ, శేఖర్, నగేష్ పాల్గొన్నారు.

నిడమనూరు: రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో దాసరి నర్సింహ, రంగశాయిరెడ్డి, పగిళ్ల శివ, పోలె డేవిడ్, ఉన్నం చినవీరయ్య, అంకతి సత్యం, పాల్గొన్నారు.

హాలియా: సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకోవాలి

మిర్యాలగూడ టౌన్, జనవరి 2: సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకోవాలని సమాచార హక్కు సలహా, సహాయ రక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో నిర్వహించిన సమావేశంలో సంఘం పట్టణాధ్యక్షుడిగా రాగముల శివశంకర్, ఉపాధ్యక్షుడిగా జాన్సి సుదీర్ కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాళ్ల అంజయ్య, డాక్టర్లు మునీర్, ఉపేందర్, కోట గోవర్ధన్, అప్సర్, మెహరాజ్, అశోక్, అజయ్, నరేష్, అంజి, శంకర్, మీరా పాల్గొన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

ముత్యాలమ్మ దేవాలయం కమిటీ ఎన్నిక

నాగార్జునసాగర్, జనవరి2: సాగర్ హిల్‌కాలనీ డౌన్‌పార్కు వద్ద ఉన్న ముత్యాలమ్మ దేవాలయం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా నర్సింగ్‌రావు, అధ్యక్షుడిగా విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా సుధీర్‌కుమార్, కోశాధికారిగా మన్‌శ్యాం, సంయుక్త కార్యదర్శులుగా వీరయ్య ఎన్నికయ్యారు.

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

PRASADS	10.00,3.30,8.40,11.15	Cinemax AMEERPET	11.15,8.00,10.40	T	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00	Cinetown	మియాపూర్ - 2.30,6.00,9.15
PVR	10.40,5.25,8.10,10.50	Cinemax SHAMEERPET	శామీర్‌పేట్ - 1.30,7.30	ASIAN	10.45,1.50,4.50,7.40,10.40	TIVOLI	సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
PVR	బంజారాహిల్స్ - 1.50,10.50	Cinépolis	ఎ/సి - 11.10,4.50,10.30	ASIAN LAXMIKALA CINEPRIDE	11.30,2.45,6.30,9.45	BVK MULTIPLEX	11.00,1.45,7.45,10.00
PVR	పంజాగుట్ట - 11.00,7.40,10.30	Cinépolis	ఎ/సి - 11.10,4.50,10.30	ASIAN	- 11.00,1.50,4.50,7.40	ASIAN SHAH SHAMSHAAR	చింతల్ ఎ/సి - 6.30PM
PVR	10.15,1.35,4.25,8.00,10.50	Cinépolis	10.30,1.20,3.40,7.15	ASIAN	అత్తాపూర్ - 1.50,7.45,10.40	ASIAN	10.45,1.50,4.35,7.40,10.20
INOX	ఎ/సి - 2.00,5.20,10.30	Cine Planet	- 10.40,1.50,4.50,7.40,10.30	ASIAN RADHIKA	కాప్రా - 1.50,4.45,7.45	GEETHA ASIAN	10.50,1.45,4.40,7.30,10.20
INOX	కాచిగూడ - 1.15,7.20	MIRAJ	ఎ/సి - 10.45,4.15,11.00	ASIAN	దిల్‌సుఖ్‌నగర్ - 9.00	SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం

శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్

మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్

నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్

వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ

తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్

నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్

సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి

శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్

పూర్ణిమ - రాయ్‌చూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN	10.40,1.45,4.30,7.40,10.30	Cinemax AMEERPET	అమీర్‌పేట - 10.15,1.00,7.20
ASIAN MULTIPLEX	కూకట్‌పల్లి - 10.40,1.30,7.30	Cinemax SHAMEERPET	శామీర్‌పేట - 11.00,4.40
ASIAN	10.30,4.40,7.30,10.30	Cinépolis	కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
ASIAN RADHIKA	కాప్రా - 10.35,4.35,10.30	Cinépolis	సిసిపిఎల్ - 10.00,6.40,10.10
ASIAN	దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM	Cinépolis	10.30,1.20,7.30,10.45
ASIAN SHAH SHAMSHAAR	చింతల్ - 11.30,6.30	TIVOLI	- 11.00,4.45,7.40,10.20
PVR	11.00,4.30,11.00	Cine Planet	10.35,1.20,7.35,10.20
PVR	బంజారాహిల్స్ 11.00,7.25	MIRAJ	దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
PVR	11.30,5.15,11.00	T	11.15,2.15,9.15
PVR	1000,1.15,4.30,7.45,11.00	Cinetown	మియాపూర్ - 11.15,6.15,9.15
PRASADS	ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45	BVK MULTIPLEX	ఎల్.బి.నగర్ 11.00,4.30
		ASIAN	హన్మకొండ - 11.00,4.40,1015
		GEETHA ASIAN	నిజామాబాద్ - 10.30,4.30,10.30
INOX	11.00,2.30,6.00,9.30	SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
INOX	10.00,3.10,10.10,	S2	ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్ చెరు 11.00,2.00,6.00,9.00

సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00

శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00


దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్

శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల

పార్థసారధి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES
ASIAN ENTERPRISES RELEASE





లక్ష్మీకళ సినిప్రైడ్ ఎ/సి - మూసాపేట్
BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర

రామ్ 70 ఎంఎం ఎ/సి - వరంగల్	వెంకటేశ్వర - తొర్రూర్
రాజా డీలక్స్ - కరీంనగర్	అశోక 70 ఎ/సి - కల్వకుర్తి
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	శాంతి 70 - మరిపెడ
వెంకటేశ్వర - నల్గొండ	వెంకటరమణ - జడ్చర్ల
గణేష్ 70 ఎ/సి - ఆదిలాబాద్	వెంకటేశ్వర - తిరుమలగిరి
రంగ 70 ఎ/సి - వనపర్తి	సాయికృష్ణ 70 - పరిగి
మహేశ్వరి - నారాయణపేట	శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల
నవరంగ్ 70 - గద్వాల్	సంతోష్ - రామాయంపేట
భువనేశ్వరి 70 - ఐజ	శివరామకృష్ణ - వేములవాడ
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట	మహేశ్వరి - రాయ్‌కల్
మరియు మీ అభిమాన థియేటర్లలో	SARTHAK MOVIES



సినీప్లానెట్ - కొంపల్లి	లక్ష్మీకళ - మూసాపేట్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఎంక్యూబ్ - అత్తాపూర్
బాలాజి 70 - మహబూబ్‌నగర్	మహేశ్వరి - నారాయణపేట
దుర్గ కెఎం 70 ఎ/సి - జగిత్యాల	శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మాధవ్ 70 ఎ/సి - ఐజ	రంగ 70 ఎ/సి - వనపర్తి
రాఘవేంద్ర 70 ఎ/సి - జడ్చర్ల	మరియు మీ అభిమాన థియేటర్లలో

RAJENDAR FILMS - 9848162553

SUPER DUPER HIT...
నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

వెంకటాద్రి
70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినిప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30
ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 11.00,10.40PM
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00
సినీస్క్వేర్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.40AM
- కాప్రా 10.40AM | - కొంపల్లి 10.45AM
వెంకటరామ 70 ఎ/సి - వరంగల్
సుందర్ మ్యాక్స్ 70 ఎ/సి - ఖమ్మం
శివ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్
తిరుమల (విఆర్‌డిఆర్) - సూర్యాపేట
శకుంతల 70 ఎంఎం ఎ/సి - కోదాడ
SSV గణేష్ 70 ఎంఎం ఎ/సి - షాద్‌నగర్

SBK FILM CORPORATION 9550819036 / 9866177475

ఈ నెల 5న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
స్వప్న 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్బీనగర్
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి
పరమేశ్వర్ 70 ఎ/సి - షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - నిర్మల్
వెంకటేశ్వర 70 ఎ/సి - మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి - జనగాం
శ్రీకృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి - సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎ/సి - తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE

టగ్ ఆఫ్ వార్‌లో 'గాంధీజీ' విద్యార్థి ప్రతిభ

చండూరు, జనవరి 2: జాతీయ స్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీల్లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించిన స్థానిక గాంధీజీ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న కనగల్ మండలం శాబ్దులాపురం గ్రామానికి చెందిన కోల బన్నీ ప్రతిభ చాటాడు. డిసెంబరు 23 నుంచి 25 వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో ఈ పోటీలు జరగ్గా, రాష్ట్రానికి రజత పతకం దక్కడంలో బన్నీ కీలక పాత్ర పోషించాడు. ఈ సందర్భంగా, మంగళవారం పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించి సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో ఎర్రగిన్నెల రవీందర్, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి కోడి శ్రీనివాసులు, పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ వెంకట్రావ్ పాల్గొన్నారు.



బన్నీని సన్మానిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

ఇక కంది కొనుగోళ్లు

నేడు కొండమల్లేపల్లిలో ప్రారంభం

రెండు వారాల్లో మరో మూడు కేంద్రాలు

సంక్రాంతి తర్వాత అధికంగా రానున్న దిగుబడి

నల్లగొండ, జనవరి 2: జిల్లాలో కందుల కొనుగోళ్లకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ముందుగానే కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నద్ధమయ్యారు. బుధవారం దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. ఈ సీజన్‌లో జిల్లాలో 8వేల హెక్టార్లకుపైగా విస్తీర్ణంలో కంది పంట సాగైంది.

గత ఏడాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి వద్దని సూచించడంతో అత్యధికంగా రైతులు కంది సాగు చేశారు. గత ఏడాది 75వేల హెక్టార్లలో కందులు సాగు కాగా, భారీగా దిగుబడులు వచ్చాయి. మార్కెట్‌లో ప్రభుత్వరంగ సంస్థలు క్వింటా రూ.8వేల చొప్పున కొనుగోలు చేయాల్సి ఉండగా, రూ.4వేల పైచిలుకు మాత్రమే రైతులకు దక్కింది. దీంతో అటు పత్తి సాగుచేయక, ఇటు కందికి ధర లైక రైతులు నష్టపోయారు. ఈ అనుభవం దృష్ట్యా రైతులు ఈ ఏడాది అత్యధికంగా పత్తి సాగు చేశారు. దీంతో కంది పంట 8వేల హెక్టార్లకే పరిమితమైంది. 50వేల క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని హాకా అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1లక్షా 20వేల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా.

మద్దతు ధర తక్కువే...

కందుల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కొండమల్లేపల్లి మార్కెట్ యార్డులో ప్రారంభించనున్నారు. అందుకు హాకా, మార్కెటింగ్, వ్యవసాయశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రస్తుతం దిగుబడి అంతంత మాత్రమే వస్తుండగా, సంక్రాంతి తర్వాత అధిక దిగుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. దిగుబడులకు అనుగుణంగా మరో రెండు వారాల్లో హాలియా, చండూరు, నల్లగొండ మార్కెట్లలో సైతం కందుల కొనుగోలు ప్రారంభించనున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు క్వింటా రూ.5,450 మద్దతు ధర చెల్లించనున్నాయి. కందులను పూర్తిగా ఆరబెట్టుకొని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని అధికారులు పేర్కొంటున్నారు. వరి, పత్తి పంట తర్వాత జిల్లాలో కంది ప్రధాన పంట. అయితే గతేడాది మద్దతు ధర లభించక రైతులు నష్టపోగా, ఈసారైనా మద్దతు లభిస్తుందా అన్న ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం కందికి మార్కెట్లో ధర క్వింటా రూ.3500 నుంచి రూ.4వేలు మాత్రమే ఉంది. ప్రభుత్వ రంగ సంస్థలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లయితే కొంతలో కొంతైనా మద్దతు ధర లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మొత్తం నాలుగు కేంద్రాల్లో మాత్రమే కందులు కొనుగోలు చేయనున్నారు. దీంతో రైతులపై రవాణా భారం అదనంగా పడనుంది. క్వింటాకు రూ.8వేలు మద్దతు ధర చెల్లిస్తేనే రైతులకు గిట్టుబాటవుతుంది. దళారుల బెడదతో రైతులు నష్టపోయే అవకాశముంది. గతంలో రైతు పాసు పుస్తకాలను జీరాక్స్ తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో వ్యాపారులే విక్రయించి మద్దతు ధర దక్కించుకున్నారు. పండుగ తర్వాత దిగుబడులు పెరగనున్న నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయి చర్యలు తీసుకొని ఈసారి అలాంటి సమస్యలు రాకుండా మద్దతు ధర చెల్లిస్తేనే రైతులు గట్టెక్కుతారు.


కొండమల్లేపల్లి మార్కెట్ యార్డు

నేడు కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో బుధవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30కు దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

● రైతులు నిబంధనలు పాటించాలి

కందులు పండించిన రైతులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పూర్తిగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి. పాసు పుస్తకం ఫొటోస్టాట్‌తోపాటు ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా నెంబర్, వీఆర్వో, వీఆర్‌ఏ నుంచి కందులు పండించినట్లుగా ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలి. ప్రభుత్వ మద్దతు ధర రూ.5450. కొండమల్లేపల్లిలో బుధవారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నాం. త్వరలో హాలియా, నల్లగొండ, చండూరు మార్కెట్లలో కేంద్రాలు ప్రారంభిస్తాం.

వెంకట్‌రెడ్డి, హాకా డీఎం

జిల్లా జడ్జికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

నల్లగొండ విద్య, జనవరి 2: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మంగళవారం ఎస్పీ శ్రీనివాసరావు జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ పద్మనాభ రెడ్డి, వన్‌టౌన్ ఎస్ఐ తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాల ముగ్గుల పోటీ

నల్లగొండ తేదీ మార్పు

ఏబీఎన్ 'ఆంధ్రజ్యోతి', జగిని టెక్స్‌టైల్స్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాకేంద్రంలోని ఎన్జీ కళాశాలలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీ తేదీ మారినది గమనించగలరు. 7-1-2018 ఆదివారం నిర్వహించాల్సిన పోటీ ఒకరోజు ముందుగా అనగా 6-1-2018 శనివారం ఉదయం 9గంటల నుంచి 12 గంటల సమయానికి మార్చడమైనది. మహిళలు అధికంగా పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేయగలరు. ఆడపడుచులు శనివారం ఉదయం ఎన్జీ కాలేజీలో నేరుగా పేర్లు నమోదు చేసుకోవచ్చు.

సూర్యాపేట, భువనగిరి జిల్లాలలో యథావిధిగా ఆదివారం (7-1-2018న) నిర్వహించబడును.

- బ్రాంచి మేనేజర్